ఆంధ్రపత్రిక దినపత్రిక
ఆదివారపు సంచికతో సహా

		రు.	పై॥
సంవత్సరం చందా	...	28	00
అర్ధ సంవత్సరం చందా	...	14	00
మూడు మాసముల చందా	...	7	00
నెల చందా (పోస్టుద్వారా)	...	2	50
విడిప్రతి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినపత్రిక	...		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

Regd. No. M. 1118

సంపుటం 48 సంచిక 195

ఆంధ్రపత్రిక

FOUNDER . DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 17-10-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ప్రసవమైన తరువాత-తల్లులకు బాధ్యత... తమ ఆరోగ్యము కాపాడుకొనుటేగాక, బిడ్డ పోషణకు అవసరమైన తనపాలనుకూడా వృద్ధి చేసుకొనవలెను. ఈ రెండు కార్యములు సాధించుటకు హైట్రిటి(High Titre) టానిక్‌వాడవలెను. ఆరోగ్యవంతమైనతల్లిని, బిడ్డను,పాందుటకు వెంటనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్లు : దాదా తీ కంపెనీ (ఆంధ్ర), విజయవాడ-1. (ఆంధ్రప్రదేశ్)

అణ్వస్త్రపరీక్షలవిరమణకై సమితిరాజకీయసంఘంలో భారతతీర్మానం

సమగ్రఒప్పందం విషయం తర్వాత చూచుకోవచ్చని కృష్ణమీనన్

న్యూయార్క్, అక్టోబరు 17 :

అణ్వస్త్రపరీక్షల నిషేధంపైనా, సంపూర్ణ నిరాయుధీకరణపైనా ఒప్పందం కుదిరేలోపుగా, అణ్వస్త్రపరీక్షలను ఆయా రాజ్యాలు విరమించాలని కోరాలంటూ, సమితి రాజకీయ సంఘంలో భారతదేశం ఒక తీర్మానాన్ని ఇవాళ ప్రతిపాదించింది.

అణ్వస్త్రపరీక్షలు కొనసాగించడంవల్ల మానవజాతి శ్రేయస్సుకు ఉపద్రవం పెరుగుతూందని. అంతర్జాతీయ ఉద్రిక్తత కూడా హెచ్చుతోందని కాబట్టి ఈ పరీక్షలు కొనసాగిస్తున్నందుకు రాజకీయసంఘం తమ గాఢ విచారాన్ని ఆందోళనను వ్యక్తపరచాలని ఈ తీర్మానంలో భారతదేశం కోరింది.

ఎజండాలోని ఇతర చర్చనీయాంశాల విషయంలో (సాధారణ సమగ్ర నిరాయుధీకరణకు ప్రథమస్థానం ఇవ్వాలని పోలియట్ రష్యా, సమర్థమైన అంతర్జాతీయ పర్యవేక్షణలో అణుపాటవ పరీక్షల నిషేధం విషయానికి ప్రాధాన్యతి ఇవ్వాలని పాశ్చాత్యరాజ్యాలు పట్టుపడుతున్నాయి. ప్రయోజనకరమైన చర్చలు తీసుకోవటానికి దోహదంచేసేందుకు భారత తీర్మానానికి ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ మీనన్ వాదించారు.

'అణుపాటవ పరీక్షల విరమణ సాధిస్తే మిగిలినవన్నీ కొంత తేలికగా జరుగుతుంది' అని ఆయన అన్నారు.

3 రోజుల క్రితం శస్త్రచికిత్స చేయించుకున్న భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ మీనన్ నేడు సమితిలో పాల్గొన్నారు.

చర్చనీయాంశాల ప్రాధాన్యత నిర్ణయించేందుకు సమావేశమైన సమితి ప్రధాన రాజకీయసంఘం చర్చలలో పాల్గొన్నారు.

అణ్వాయుధాలు గల దేశాలు అణుపాటవ పరీక్షలను పునః ప్రారంభించినందుకు తీవ్రాందోళన వెల్లడిస్తూ భారత్ నేడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది. అణు పాటవపరీక్షలు లేక సాధారణ సమగ్ర నిరాయుధీకరణ విషయంలో తగు ఒప్పందాలు జరిగేవరకూ ఆయా రాజ్యాలు అణుపాటవ పరీక్షలు జరుపరాదని ఈ తీర్మానం అర్థిస్తున్నది.

అణు పాటవపరీక్షల విరమణ కొనసాగించాలనే భారత ప్రతిపాదనకు ప్రాధాన్యత ఇచ్చే విషయం ప్రధాన రాజకీయ సంఘం ఇంకా పరిశీలిస్తూ ఉండగానే ఈ తీర్మాన పాఠాన్ని భారత్ ప్రకటించింది.

అణురక్తి వ్యాప్తివల్ల వాతావరణానికి పెరిగిపోతున్న ప్రమాద పరిస్థితి ఎడల మానవాళి తీవ్రాందోళనను వ్యక్తంచేస్తూ కెనెడా మరి 21 దేశాలతో కలిసి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది.

వాతావరణ నివేదికతోపాటు వాతావరణంలోని అణురక్తితో వ్యాప్తికి సంబంధించిన సమాచారాన్ని కూడ సేకరించి ప్రకటించాలని ఈ తీర్మానం ప్రపంచ వాతావరణ సంస్థను అభ్యర్థిస్తున్నది.

అణురక్తితో వ్యాప్తి ఫలితాలపైన, రేడియో ధార్మికశక్తి వలన సంభవించే ఇక్కట్లు విషయంలోనూ వీలైనంత త్వరలో రెండు నివేదికలు సమర్పించాలని ఈ తీర్మానం 15 మంది సభ్యులుగల ఐక్యరాజ్యసమితి శాస్త్రవిజ్ఞాన సంఘాన్ని అభ్యర్థిస్తున్నది.

ఘనా ప్రతినిధి శ్రీ ఎలెక్స్ క్వాకూ బాసాకే అణు పాటవపరీక్షల విరమణను కొనసాగించాలనే భారత ప్రతిపాదనను బలపరచారు.

తమప్రభుత్వం అన్ని విధాలైన అణుపాటవ పరీక్షలను వ్యతిరేకిస్తున్నదనీ ఈ విషయం ఆగ్రరాజ్యాలవారికి తెలియచేయటానికి అన్ని విధాలా ప్రయత్నిస్తుందనీ ఆయన అన్నారు.

చర్చనీయాంశాల క్రమక్రమం విషయంలో ఒక నిర్ణయానికి రాకుండానే సమావేశం రేపటికి (బుధవారం) వాయిదా పడింది.

రాజధానిలో నేరాలు తగ్గుముఖం

కమీషనర్ వివరణ

హైదరాబాద్, అక్టోబరు 16 :— 1959, 1960తో పోల్చిచూస్తే 1961 లో నివిధ నేరాల సంఖ్య తగ్గినట్లు నగరపోలీసు కమిషనరు శ్రీ ఎస్. పి. సాట్టూర్ శనివారంనాడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.



60 స్థానాల అభ్యర్థుల విషయమై ఎన్నికల సంఘంలో విభేదాలు

అధిష్ఠానవర్గంతో సంప్రదించినమీదటే మిగతా లోక్‌సభ స్థానాల విషయం పరిష్కారం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 16 :

ఆంధ్రప్రదేశ్ ఎన్నికలసంఘం ఇవాళ ఉదయం సాయంత్రము సమావేశమై శాసనసభకు వచ్చే ఎన్నికలకు 300 స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులను కాంగ్రెసు కేంద్ర ఎన్నికలసంఘానికి సిఫార్సులుచేస్తూ నిర్ణయం చేసింది.

లోగడ నాయకత్రయం వదలివేసిన 22 స్థానాలకు కూడా అభ్యర్థులను సిఫార్సుచేయడం పూర్తిఅయింది. అయితే ఇందులో 7 స్థానాలకు మాత్రం నాయకత్రయం ఒక్కొక్కదానికి ఒకేపేరు సూచించలేక, ఒకటికన్నా ఎక్కువ సూచించారు. ఈ మొత్తం 300 స్థానాలలో, 60 స్థానాలకు ఎన్నికలసంఘంలో భిన్నాభిప్రాయం అలాగేఉంది.

శ్రీ మల్లిపూడి పల్లంరాజుగారి బసలో 10 వ తేదీనుంచి వారమురోజులుగా కొనసాగుచున్నప్రతిరోజూ సమావేశమును జరుపుతున్నారు. ఈ మూడు వందల స్థానాల్లో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పల్లంరాజు మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, కౌసు బ్రహ్మానందరెడ్డి ఏడు స్థానాల్లో ఒక అభ్యర్థిని సూచించలేక ఒకటికన్నా ఎక్కువ పేర్లు సూచించారు. ప్రదేశ్ ఎన్నికలసంఘంవారు మూడు వందలలో 56 స్థానాలకు భిన్నాభిప్రాయాలు తెలిపారు. నిన్నటివరకు ఆరేపణలు 44 గుకు తగ్గినవి. ఇవాళ నాయకత్రయము సూచించిన 22 స్థానాలకు మరో 12 భిన్నాభిప్రాయాలను ఎన్నికలసంఘం సభ్యులు సూచించారు.

లోక్‌సభకు 9 స్థానాలకు ఎన్నికల సంఘము ఇంకా అభ్యర్థులను నిర్ణయించవలసి వున్నది. కేంద్ర ఎన్నికల సంఘంతోను, కాంగ్రెసు అధ్యక్షునితోను సంప్రదించి ఈ స్థానాలకు అభ్యర్థులను నిర్ణయిస్తారంటున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు చెప్పినట్లు హైదరాబాద్‌లో కాంగ్రెసు పేర్లు ఇవాళ గుండాన పడినట్లే. ఇరంగము కేంద్ర ఎన్నికల సంఘము పరిశీలించేవరకు ఢిల్లీకి మారుతుంది. మొత్తం 1200 మంది కాంగ్రెసువాదులు దరఖాస్తులు పంపించారు. నాయకత్రయము తెలిపిన జాబితాతో ముఖ్యమంత్రి భిన్నాభిప్రాయము తెలిపినవి దాదాపు పాతిక స్థానాలు వున్నాయి.

300 స్థానాలలో 88 స్థానాలకు ఇదివరకు ప్రదేశ్ ఎన్నికల సంఘము కేంద్ర ఎన్నికల సంఘానికి పేర్లు సూచించింది.

అభ్యర్థుల పేర్లు

హైదరాబాద్, అక్టోబరు 17: ఈ క్రింది అభ్యర్థులు జాబితాను కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘానికి సిఫార్సులు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం నేటి సాయంత్రం నిర్ణయం చేసింది.

(చివరకుదుర్చవున్న నియోజకవర్గాల విషయంలో అభ్యంతరాలు వచ్చినవి.)

శ్రీకాకుళంజిల్లా

ఇచ్ఛాపురం : శ్రీ ఉప్పాడ రంగబాబు,
టెక్కలి: శ్రీ ఆర్.ఎల్.ఎన్.దొర.
పాతిపట్నం: శ్రీ ఎల్.లక్ష్మణదాసు.
కొట్టూరు (షె. కు.): పోతుల సున్నయ్య.
నాగూరు (షె.జా.): శ్రీ అడ్డాకుల లక్ష్మీనాయుడు,
పార్వతీపురం: శ్రీ వి. చంద్రమౌళిదేవ్,
సాలూరు: శ్రీ అల్లు ఎరుకనాయుడు.
పాలకొండ: శ్రీ పి.ఎస్. అప్పారావు.
నగరికటకం: శ్రీ తమ్మినేని పాపారావు.
శ్రీకాకుళం: శ్రీ అంధవరపు తాతయ్య.
పాండూరు: (షె. కు.): శ్రీ కొత్తపల్లి పున్నయ్య.
చీపురుపల్లి: శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు.
బొబ్బిలి: శ్రీ తెంటు లక్ష్మీనాయుడు"

లోక్‌సభ

శ్రీకాకుళం: శ్రీ డి. రాజగోపాలరావు.
చీపురుపల్లి: శ్రీ రావు వెంకటగోపాలకృష్ణరంగారావుబహద్దర్.
పార్వతీపురం (షె.జా.): శ్రీ డి.సత్యనారాయణ.

విశాఖజిల్లా

భోగాపురం: శ్రీ కొమ్మూరు అప్పుడొర.
గజపతినగరం: శ్రీ తడ్డి సన్యాసినాయుడు.
రామతీర్థం (షె.కు.): శ్రీ గంట్యాడ సూర్యనారాయణ.
విజయనగరం: శ్రీభాట్టంశ్రీరామూర్తి.
శివిడి: శ్రీ సుంకర సత్యనారాయణ.
భీమునిపట్నం: శ్రీ పి. వి. జి. రాజు.
విశాఖపట్నం: శ్రీ ఎ. వి. భుజోజరావు.
కణితి: శ్రీ కంచెర్ల శ్రీరామమూర్తి.
చోడవరం: శ్రీ ఇ. సత్యనారాయణ
బొద్దం: శ్రీ అల్లు దశావతారం.
శృంగవరపుకోట (షె. జా.) శ్రీ గుజ్జల భర్మనాయుడు.
మూడుగుల: శ్రీ దొండా శ్రీరామమూర్తి.
కొండకర్ల: శ్రీ మాడపాటి రామచంద్ర రాజు.
యలమంచిలి: శ్రీ వీసం సన్యాసినాయుడు.
నర్సీపట్నం: శ్రీ ఆర్. ఎస్. సూర్యనారాయణరాజు.
పాయకారావుపేట (షె. కు.): శ్రీ ముత్యాల పోతరాజు.
గూడెం (షె. జా.): శ్రీ దేవూరు కొండలరావు.

లోక్‌సభ

విశాఖపట్టణం: శ్రీ విజయానంద్.
అనకాపల్లి: శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి.
నర్సీపట్నం (షె. జా.): మాచరాన మాచరాజు.

తూర్పు గోదావరిజిల్లా

ఎల్లవరం (షె. జా.): శ్రీ చోడిమల్లి ఖార్జున.
బూరుగుపూడి (షె. కు.): శ్రీ బత్తిన సుబ్బారావు.
జగంపేట: శ్రీ వడ్డి ముత్యాలరావు
ప్రత్తిపాడు: శ్రీ సర్వతి గుర్రాజు.
తుని: శ్రీ రాజాబల్లివాయి వెంకట కృష్ణంరాజ బహద్దర్.
కాకినాడ: శ్రీదంటు భాస్కరరావు
కరప: శ్రీ రేమల్లి తిరుపతిరావు.
రామచంద్రపురం: శ్రీ నాగదేవర వెంకటరావు.
అనపర్తి: శ్రీ తేలిరి లక్ష్మీనారాయణరెడ్డి.
పామర్రు: శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు.
అల్లవరం (షె. కు.) శ్రీ చిక్కిరి గంగిరెడ్డి.*
నగరం: శ్రీ వయనాల గణేశ్వరావు.
రాజోలు (షె. కు.): శ్రీమతి గడ్డం మహాలక్ష్మి.
పిఠాపురం: శ్రీ ఎమ్. బి. ఎస్. సుబ్బరాజు.
పెద్దాపురం: శ్రీపల్లా వెంకటరావు.
అమలాపురం: శ్రీ కె. సూర్యనారాయణ లేక శ్రీ ఎస్. రామభద్రరాజు.
కోరుకొండ: శ్రీ కంద్రి వీరన్న (*)
తాళ్ళరేవు (షె. కు.): శ్రీ గంటి కామయ్య.

లోక్‌సభ

కాకినాడ: శ్రీ ఎమ్. తిరుమలరావు.
అమలాపురం (షె. కు.): శ్రీ బి.ఎస్. మూర్తి.

రాజమండ్రి: పరిశీలనలో నున్నది.

పశ్చిమ గోదావరిజిల్లా

కొవ్వూరు: శ్రీ అల్లూరి బాబీదేవు.
గోపాలపురం (షె. కు.): శ్రీ తాళేటి వీరరాఘవులు.
పోలవరం: శ్రీ పోతన అప్పారావు.
ఏలూరు: శ్రీ కీర్ల బ్రహ్మయ్య.
దెందులూరు: శ్రీ గారపాటి చినకనకయ్య.
తాడేపల్లిగూడెం: శ్రీ అల్లూరి కృష్ణారావు.
పెంటపాడు: శ్రీ సి. హెచ్. ఎస్. వి. పి. మూర్తిరాజు.
తణుకు: శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్.

అతిథి: అభ్యర్థిని నిర్ణయించే అధికారం ప్రః కాంః అధ్యక్షునిచేతిలో వుంది.

పెనుగొండ: శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు.
నర్సాపురం: శ్రీ పరకాల శేషావతారం.
పాలకొల్లు: శ్రీ అడ్డేపల్లి సత్యనారా

(రేపటి చూడుడు)

కృష్ణమీనన్‌తో పోటీకి కృపలానీ నిర్ణయం

కమ్యూనిస్టు ప్రమాదంనుంచి కాంగ్రెస్‌ను ఉద్ధరించటమే తన ఆశయమని వివరణ

బొంబాయి, అక్టోబరు 16 : వచ్చే ఎన్నికలలో ఉత్తర బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌తో పోటీ చేస్తానని ఆచార్య జె. బి. కృపలానీ యీ సాయంత్రం యిక్కడ ప్రకటించారు. ఉత్తర బొంబాయి పార్లమెంటరీ స్థానానికి శ్రీ కృష్ణమీనన్ పేరును బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సిఫార్సు చేసింది.

కృష్ణమీనన్‌ను ప్రతిఘటించటానికి గల కారణాలను పేర్కొంటూ "ఈ పోటీలో నేను కాంగ్రెస్‌తో పోరాడటంలేదనే భావిస్తున్నాను" అని "పుర జనుల మహాసభ"లో ఆయన విశదం చేశారు. కమ్యూనిస్టులు చొరబడటం మూలంగా ప్రమాదంలో చిక్కుకున్న కాంగ్రెస్‌కు 'తోడ్పడాలనే' ఉత్కంఠతో తానీ పోటీకి పూనుకున్నానన్నారు.

ఈ పోటీలో తనను బలపరుస్తున్న పార్టీలను (స్వతంత్ర, ప్రజాసోషలిస్టు పార్టీ, జనసంఘము) ప్రస్తావించి తాను స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని శ్రీ కృపలానీ చెప్పడించారు.

"రాజకీయాల్లో నేను ఏకీభవించని పార్టీల మద్దతును ఎందుకు స్వీకరిస్తున్నానని మీరు సమాజంగా అడుగవచ్చు. నేను వెళ్లి వారి సహాయం కోరలేదు. కమ్యూనిస్టులనుంచి కాంగ్రెస్‌ను ఉద్ధరించాలన్న ఆశయంతో వారే నన్ను ఆహ్వానించారు.

శ్రీ కృపలానీ తన యీ చర్యను గాంధీజీ, ప్రధానమంత్రి చర్యలతో పోల్చుకున్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఆయన మంత్రివర్గము రూపొందించే విధానాలను కేవలం ఆనుసరించే శ్రీ మీనన్‌ను ఎందుకు ప్రతిఘటిస్తున్నారన్న ప్రశ్నకు జవాబు చెబుతూ ప్రధాని, ఆయన మంత్రివర్గము సూచించిన మన జాతీయ అంతర్జాతీయ విధానాలను శ్రీ మీనన్ చిత్తశుద్ధితో పట్టిస్తున్నారని తెలిపారు.

శ్రీ మీనన్‌కు, భారత కమ్యూనిస్టు పార్టీకి "మంచి పాత్రు" ఉందన్నారు.

శ్రీ మీనన్‌కు, భారత కమ్యూనిస్టు పార్టీకి "మంచి పాత్రు" ఉందన్నారు.

కృపలానీకి జనసంఘం మద్దతు : ఉపాధ్యాయప్రకటన

రైపూర్, అక్టోబరు 16: వచ్చే ఎన్నికల్లో ఉత్తర బొంబాయి నియోజకవర్గంలో శ్రీ కృష్ణమీనన్‌తో పోటీ చేస్తున్న ఆచార్య జె. బి. కృపలానీని జనసంఘం బలపరుస్తుందని జనసంఘం కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ చెప్పడించారు.

భారతదేశంలో ప్రజాస్వామ్యం నిలిచి ఉండాలంటే శ్రీ మీనన్‌ను ఓడించటం ముఖ్యమనీ, శ్రీ మీనన్ ఓటమి, నెహ్రూ ప్రభుత్వ రక్షణ విధానంపై అధిక్షేపణ కాగలదనీ ఆయన వివరించారు.



ఇదివరకటికంటే పెద్దవి & అందమైనవి
దసరా & దీపావళి ఉడుపులు
కొనువారికి అపూర్వ అవకాశము
ఉచిత బహుమతులు

బాలురకు :
"బోహీమియన్" ప్రింటెడ్ 'టి' షర్టు రు. 2-25
బుష్ షర్టులు రు. 3-50
టెరిలిన్ స్లాక్ షర్టు రు. 17-50
బాలికలకు :
కట్ వర్క్ ఫ్రాక్ రు. 4-50
లేస్ రు. 6-00
పోల్కా పాంటీ రు. 2-00
మైనీ టాప్స్ :
ఉలన్ టెర్స్ రు. 6-50
గిసుట్ టాప్ రు. 4-50
పది యేండ్ల వయస్సువారికి :
కాటన్ షర్టు రు. 5-75
ఫ్రాన్సీ లేస్ రు. 12-50

ఎం ట్రావెల్ బ్యాగ్
రు. 50/- వరకు కొనువారికి
ఒక మనీ పర్సు
రు. 25/- వరకు కొనువారికి
ఒక గ్లాస్ టంబ్లర్
రు. 10/- వరకు కొనువారికి

ELSONS 195, MOUNT ROAD, MADRAS-2. REGD.

రైల్వే ఇన్పర్మేషన్ గుమాస్తాలాగా ఏవీఁటా చిరాకు. సణుగుడూనూ అడిగిందానికి జవాబేదో కాస్తంత గట్టిగా, స్పష్టంగా చెప్పలేరూ?

ముక్కామలలో దారుణహత్య

(స్వకీయ విలేఖరి)

అంబాజీపేట, అక్టోబరు 16 : ఇక్కడికి ఆరుమైళ్ళలో ఉన్న ముక్కామలగ్రామంలో మొన్న మాచేపల్లి చంద్రరావును కొందరు కత్తులతో పొడిచి, కర్రలతోకొట్టి చంపి శవాన్ని పడవల కాల్వలో పారవేసినట్లు అంబాజీపేట పోలీసులకు ఫిర్యాదు అందింది. శవంకోసం పోలీసులు కాల్వ అంతా గాలిస్తున్నారు.

ఆ కాల్వ పరివాసానే ఉన్న అతని సోదరుడు వీరన్ననుకూడా పొడిచారట. అతణ్ణి అమలాపురం ఆస్పత్రిలో చేర్చారు. పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

ఈ హత్యోదంతాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయాలని చంద్రయ్య (హత్యగావింపబడిన) లాయకు మరో సోదరుడు సూర్యరావు అంబాజీపేటపోలీసు స్టేషనుకు వెడుతుండగా అతణ్ణి కూడా కొట్టారట.

ముక్కామలగ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నందుకు గుర్రాలు మోహరించారు. ఇవాళ కూడా తెరవలేదు.

అమలాపురం ఎ. ఎస్. పి. జగన్మోహన్, అంబాజీపేట సబ్ ఇన్‌స్పెక్టరు హత్య జరిగినచోటికి వెళ్ళి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ సందర్భంలో ఏడుగురిని కస్టడీలోకి తీసుకున్నారు.

పర్చినియా పొగాకు పరేశ పరకు, సర్వజా లోకశేశంలోకి దిగుమతి చేయబడుచున్నది అని పొమాన్యంగా నమ్మకం. పర్చినియా దిగుమతి చేయబడుచున్న పొగాకు కాదు. అపవిత్ర బూపారమును కిరోసిన్ పీపాలను గంధోల్ల పండించబడే పేరే రకపు పొగాకు, పరేశ పిగారెట్ పరిశ్రమల వల్ల భారతీయ పర్చినియా పొగాకు ఆపారంగా ఎగుమతి చేయబడుచుండు ఉను బట్ట. భారతదేశం అత్యుత్తమ రకమును పండించు చున్నదని ఋజువగుచున్నది.

బొంబాయి—57
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్ము వరకూ మంచిది

GT. 706 TEL. Greens' Adviga

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

నెం. B/Sc/61/Rectt/2

ఆగ్నేయరైల్వేమీది యీక్రింది కేటగిరీల లోని ఉద్యోగములకు ఎన్నుకొనబడుటకై షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డుతెగల అభ్యర్థుల నుండి మాత్రమే దరఖాస్తులు రైల్వే సర్వీసు కమిషన్‌వారు నిర్ణయించిన ఫారములోనే కోరబడుచున్నవి.సదరు ఫారములు కావలసినవారు ఫారము ఒకటికి 0.25 న.పై.లు వంతున ముఖ్యమైన రైల్వేస్టేషనులలో చెల్లించి పొందవచ్చును. ఇంగ్లీషులో దరఖాస్తును భర్తీ చేసి, వయస్సు, కులము, అర్హతలు, అనుభవము వగైరాలకు తగిన సర్టిఫికేట్లు దృవ పరిచించి జతపర్చుచూ చీఫ్ పర్సనల్ ఆఫీసరు (రిక్రూట్‌మెంటు), ఆగ్నేయ రైల్వే, గ్రాండ్ రోడ్, కలకత్తా--43 వారికి రిజిస్టర్డుపోస్టులో 6—11—61 తేదీనగాని, అంతకుముందుగాగాని చేరునట్లు పంపవలెను. కవరుపైన "..... (కేటగిరీ నెంబరు, ఉద్యోగముపేరు(వాసి) ఉద్యోగమునకు యెన్నికై దరఖాస్తు" అని వ్రాయవలెను.

రైల్వేలో పనిచేయుచున్నవారు, గవర్నమెంటు ఉద్యోగులు తమ అధికార్లద్వారా తమ దరఖాస్తులను పంపవలెను. దరఖాస్తును సిఫార్సుచేయు అధికారియొక్క సిఫార్సులు, అందుకై నిర్ణయింపబడియున్న కాలమునందు వ్రాయబడి, వారి ఉద్యోగహోదా, ఆఫీసు పేరుగల స్టాంపువేయబడి 21—11—61 తేదీనగాని, లేక అంతకుముందుగాగాని చేరునట్లు పంపవలెను. ఉద్యోగములోనుండు రైల్వే కొకరికు వారి వయోపరిమితి మూడు యేండ్లకు హెచ్చింపబడును. సివిలైన కాంటి శీలురకు వారి 40 సంవత్సరముల వరకున్ను, యుద్ధములో పనిచేసినవారికి, వారి సైన్యము లోని సర్వీసు, ఆటుపైని చేసిన మిలిటరీ సర్వీసు వారి వయస్సునకు కలుపబడును. అభ్యర్థులు వయోపరిమితి 6—11—61 తేదీకి కలుపబడవలెను. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలకు మామూలుగా యివ్వబడు పేర్ యేండ్ల సడలింపు లెక్కలోకి తీసికొంటూ, పై వయోపరిమితి నిర్ణయింపబడినది.

ప్రతి అభ్యర్థి తన దరఖాస్తు ఫారములోని 1 వ పేజీ కుడివైపు, క్రిందిమూల పాస్‌పోర్టుసైజులో తాను యిటీవల తీసికొన్న ఫోటో అంటించి పంపవలెను.అన్నివిధముల జాగ్రత్తగా భర్తీచేయని దరఖాస్తులు నిరాకరింపబడవచ్చును. ఏ విధమైన సిఫార్సులు చేయించుకొన్నను అభ్యర్థి అనర్హుడుగా చేయబడును.

కేటగిరీ (1) ఎక్స్‌రే టెక్నీషియన్ స్కేలు రూ. 110-200 (ఎఎస్) రూ. 130—300 (ఎఎస్) భాలీల సంఖ్య :— 2 (రెండు)— షెడ్యూల్డు కులములను 2 (రెండు)—షెడ్యూల్డు తెగలకు. వయస్సు 18—30 సంవత్సరాలకుమధ్య. విద్యార్హతలు. జి. ఎస్. సి. (స్కేలు రూ. 130—300 ఏ. ఎస్) జి. మెట్రిక్యులేషన్ (స్కేలు రూ. 110—200 ఎ ఎస్) కు. ఎక్స్‌రేమిషన్ ఎంక్వైరీరూపేక్ డిపార్టుమెంటులో కావలసినటువంటి శిక్షణ, మంచి అనుభవ ముండవలయును. ఒక సంవత్సర అనుభవము కలు ప్రాధాన్యత చూపబడును.

కేటగిరీ (2) ఎస్. సర్వే స్కేలు రూ. 210—320 (ఎఎస్) భాలీల సంఖ్య 1 (ఒకటి) ఎస్. సి. కొరకు. వయస్సు 20—35 సంవత్సరాలకు మధ్య. మెస్సింగ్ అలవెన్సు నెలకు రూ. 45 —, యూనిఫారము అలవెన్సు సంవత్సరానికి రూ. 100 —, లాండ్రి అలవెన్సు నెలకు రూ. 5లదనంగా అర్హుల కివ్వబడును. అభ్యర్థులు రిజిస్టర్డు సర్వుగను, సర్టిఫికేట్‌సర్వింగ్ రిజిస్టరులో వారి పేరును మరియు మిడ్‌నైట్ జనరల్ సర్వింగులో కాన్వ్రజ్ఞతలుగల వారిచే ఒనగబడిన సీనియరు సర్టిఫికేటు పొందియుండవలెను. పెద్ద ఆస్పత్రులలో పనిచేసిన అనుభవముగలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కేటగిరీ (3) డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్) స్కేలు రూ. 150—240 (ఎ ఎస్) భాలీలసంఖ్య 1 (ఒకటి) ఎస్. టి. ఎ కొరకు. వయస్సు 20—35 ల మధ్య. విద్యార్హతలు : మెట్రిక్యులేషనుప్లాసై ఎరుకైన ఇంజనీరింగ్ పాఠశాల లేక కళాశాలలో పోవర్సీరు లేక (డ్రాఫ్ట్స్‌మన్ కోర్సులోకనీసము డిప్లమా పొందియుండవలెను. ఎరుకయున్న స్కూలు లేక కాలేజిలో ఎలక్ట్రికల్/మెకానికల్ ఇంజనీరింగులో డిప్లమా పొందినవారికి ప్రాధాన్యత యివ్వబడును.

కేటగిరీ (4) ప్లస్—అడ్డర్—ఆపరేటర్. స్కేలు రూ. 110—180 (ఎఎస్) మరియు స్పెషల్ అలవెన్సుగా నెలకు రూ. 10 —భాలీల సంఖ్య 2 (రెండు) ఎస్. సి. కొరకు. వయస్సు 18—30 సంవత్సరాలకు మధ్య. విద్యార్థులు : మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన అర్హత—క్రింది తరగతులలోఉర్దు బోధింపగల నేర్పు వుండవలెను.

కేటగిరీ (5) అకౌంటింగ్ మెషీన్ ఆపరేటర్. స్కేలు రూ. 110—180 (ఎఎస్) మరియు స్పెషల్ అలవెన్సుగా నెలకు రూ. 15 —భాలీల సంఖ్య 1 (ఒకటి) ఎస్.సి.లకు;ఒకటిఎస్.టిలకు.వయస్సు18—30 సంవత్సరాలకు మధ్య. విద్యార్థులు : మెట్రిక్యులేషన్ లేక దానికి సమాన విద్యతో గూడ ఎలక్ట్రిక్ క్యాలిబరిటన్‌తో రెమింగ్‌టన్ బుక్ కీపింగ్ మెషన్ మాడల్ 124 లో అకౌంటింగ్ మెషన్ సమానామాద పనిచేయుటకు తెలిసియుండవలయును.

కేటగిరీ (6) స్టెనోగ్రాఫర్. స్కేలు 130—300 (ఎఎస్) భాలీల సంఖ్య :— 3 (మూడు) ఎస్. సి. ల కొరకు. 5 (ఐదు) ఎస్. టి. ల కొరకు. వయస్సు 18—35 సంవత్సరాల మధ్య. విద్యార్థులు : మెట్రిక్యులేషన్ లేక దానికి సమానైన విద్యతో షార్ట్ హాండ్‌లో కనీసవేగము నిమిషమునకు 100 పదములును, టైపురైటింగ్‌లో నిమిషముకు 40 పదములు వేగము పొందియుండవలయును.

కేటగిరీ (7) కలగ్‌పూర్‌లోని బాలుర మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూలు డిమాన్‌స్ట్రేటర్. భాలీల సంఖ్య :— 1 (ఒకటి) ఎస్. సి. కొరకు. ఎస్. టి. లు కూడా దరఖాస్తు చేయవచ్చును. విద్యార్థతలు : 5 సంవత్సరముల బోధనానుభవముతో బి. ఎస్.సి. బి. టి. లేక బి. ఎస్. సి. (డిగ్రీకోర్సులో కెమిస్ట్రీ ఒక సబ్జక్టుగా నుండవలెను) కెమిస్ట్రీ లేబరేటరీ పనిలో అనుభవముగలవారికి ప్రాధాన్యత చూపబడును.

కేటగిరీ (8) ఖరగ్‌పూర్‌లోని బాలుర మల్టిపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూలు డిమాన్‌స్ట్రేటర్. భాలీల సంఖ్య 1 (ఒకటి) ఎస్‌సి కొరకు ఎస్‌టిలు కూడా దరఖాస్తు చేయవచ్చును. విద్యార్థతలు : 5 సంవత్సరములలోధ వానుభవంతో బి.ఎస్.సి. బిటి. లేక బి ఎస్‌సి. డిగ్రీకోర్సులో బైయాలజీ ఒక సబ్జక్టుగా నుండవలెను. బైయాలజీ లేబరేటరీ పనిలో అనుభవముగలవారికి ప్రాధాన్యతయివ్వబడును.

కేటగిరీ (9) ఖరగ్‌పూర్ బాలుర జూనియర్ ఉన్నత పాఠశాలకు ఫిజికల్ (ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్. భాలీల సంఖ్య 1 (ఒకటి) ఎస్. సి.ల కొరకు. ఎస్. టి. లు కూడా దరఖాస్తు చేయవచ్చును. విద్యార్థతలు, ఫిజికల్ ఎజూకేషన్‌లో డిప్లమా పొందిన గ్రాడ్యుయేటు.

కేటగిరీ (10) ఆంధ్ర బాలుర ఉన్నత పాఠశాలకు ఫిజికల్ (ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్. భాలీల సంఖ్య 1 (ఒకటి) ఎస్. సి. ల కొరకు. ఎస్. టి.లు కూడ దరఖాస్తు చేయవచ్చును. విద్యార్థతలు : ఫిజికల్ ఎజూకేషన్‌లో డిప్లమా పొందిన గ్రాజ్యాయేటు స్కౌటింగ్ ఎన్. సి. సి. అనుభవముండవలయును.

కేటగిరీ (11) కుర్దారోడ్డులోని మిక్సర్డ్ ఉన్నత పాఠశాలకు అసిస్టెంటు ఉపాధ్యాయుడు. భాలీల సంఖ్య 1 (ఒకటి) ఎస్. సి. ల కొరకు. ఎస్. టి. లు కూడ దరఖాస్తులు చేయవచ్చును. విద్యార్థతలు : తెలుగు మీడియములో బోధించగలిగిన శిక్షణ పొందిన అర్ట్స్ గ్రాజ్యాయేటు.

కేటగిరీ (12) ఖరగ్‌పూర్ బాలికల ఉన్నత పాఠశాలకు అసిస్టెంటు మిస్ట్రెస్. భాలీల సంఖ్య 1 (ఒకటి) ఎస్. సి. ల కొరకు. ఎస్. టి. లు కూడ దరఖాస్తు చేయవచ్చును. విద్యార్థతలు : పెద్ద తరగతుల్లో సంస్కృతము, బెంగాలీ బోధించగలిగిన శిక్షణ పొందిన అర్ట్స్ గ్రాజ్యాయేటు.

కేటగిరీ (13) ఆంధ్ర బాలుర ఉన్నత పాఠశాలకు అసిస్టెంట్ టీచర్. భాలీల సంఖ్య 1 (ఒకటి) ఎస్. సి. ల కొరకు. ఎస్. టి. లు కూడ దరఖాస్తు చేయవచ్చును. విద్యార్థతలు శిక్షణపొందిన సైన్సు గ్రేజ్యాయేటు (డిగ్రీకోర్సులో లెక్కలు ఒక సబ్జక్టుగా నుండవలయును) హిందీ మీడియములో బోధించు సామర్థ్యముండవలయును.

కేటగిరీ (14) బిలాస్‌పూర్ మిక్స్‌డ్ హయ్యర్ సెకండరీ పాఠశాలకు అసిస్టెంట్ టీచర్. భాలీలసంఖ్య1 (ఒకటి) ఎస్. టి. ల కొరకు. ఎస్. సి. లు కూడా దరఖాస్తులు చేయవచ్చును. విద్యార్థతలు : డిగ్రీ కోర్సులో సంస్కృతము ఒక సబ్జక్టుగా పొందిన శిక్షణ పొందిన గ్రాజ్యాయేటు లేక కావ్యతీర్థ లేక సాహిత్యాచార్య లేక దానికి సమమైనటువంటిది. హిందీ మీడియములో బోధించు సామర్థ్యము కలిగియుండవలయును.

కేటగిరీ (15) ఆంధ్ర బాలుర ఉన్నత పాఠశాలకు అసిస్టెంట్ టీచర్. భాలీల సంఖ్య 1. (ఒకటి) ఎస్. సి. ల కొరకు. ఎస్. టి. లు కూడ దరఖాస్తు చేయవచ్చును. పెద్ద తరగతులలో సరిత్రము బెంగాలి బోధించగలిగిన శిక్షణ పొందిన గ్రాజ్యాయేటు. చరిత్రము లేక బెంగాలీలో అనర్హు పొందియుండు వారికి ప్రాధాన్యత యివ్వబడును.

కేటగిరీ (16) ఆంధ్ర బాలికల హైస్కూలులకు అసిస్టెంటు ఉపాధ్యాయిని—భాలీల సంఖ్య1 (ఒకటి) ఎస్. సి. లకు, ఎస్. టి. కూడ దరఖాస్తు చేయవచ్చును. అర్హతలు : ట్రెయినింగుపొందిన అర్ట్స్ గ్రాజ్యాయేటు. బెంగాలి మరియు ఇంగ్లీషు మీడియంలో హెచ్చు తరగతులకు సరిత్రము బోధించవలెను. ఎస్. సి. సి. అదన అర్హతలుగా భావింపబడును.

కేటగిరీ (17): ఆంధ్ర బాలుర హైస్కూలులకు అసిస్టెంటు ఉపాధ్యాయుడు. భాలీల సంఖ్య 1 (ఒకటి) ఎస్. టి. లకు, ఎస్. సి కూడా దరఖాస్తు చేయవచ్చును. అర్హతలు : ట్రెయినింగ్ అయిన అర్ట్స్ గ్రాజ్యాయేటు. సివిక్స్, హిందీ హెచ్చు తరగతులకు బోధించగలిగి యుండవలెను.

కేటగిరీ (18): ఆంధ్ర ఖరగ్‌పూర్ మిక్సెడ్ హైస్కూలులకు అసిస్టెంటు టీచరు. భాలీల సంఖ్య1(ఒకటి).ఎస్. టి. లకు ఎస్. సి. కూడ దరఖాస్తు చేయవచ్చును. అర్హతలు : శిక్షణ పొందిన గ్రాజ్యాయేటు, మిడిల్ క్లాసులకు హిందీ, సంస్కృతము బోధించవలెను.

కేటగిరీ (19): సైన్‌పూర్ మిక్సెడ్ హైయ్యర్ సెకండరీ స్కూలులకు అసిస్టెంటు మిస్ట్రెస్—భాలీల సంఖ్య 1(ఒకటి) ఎస్. టి. లకు. ఎస్. సి. కూడా దరఖాస్తు చేయవచ్చు. అర్హతలు : ట్రెయినింగు పొందిన గ్రాజ్యాయేటు. సంగీతము, పిడిల్‌వర్కు, హౌస్ సైన్సునందు ప్రవేశము వుండవలెను. హిందీలో బోధింపకలిగియుండవలెను.

కేటగిరీ (20): ఖరగ్‌పూరు బాలుర మల్టీపర్పస్ హైయర్ సెకండరీ స్కూలునకు అసిస్టెంటు టీచరు. భాలీల సంఖ్య 1(ఒకటి.) ఎస్. టి. లకు. ఎస్. సి. లు కూడా దరఖాస్తు చేయవచ్చును. అర్హతలు : బి. ఎస్. సి. బి. టి. హిందీలో బోధింపవలెను.

కేటగిరీ 21): చక్రధరపూర్ మిక్సెడ్ హైస్కూలులకు అసిస్టెంటు టీచరు—భాలీల సంఖ్య 1(ఒకటి) ఎస్. టి.లకు. ఎస్. సి. లు కూడా దరఖాస్తు చేయవచ్చును. అర్హతలు : ట్రెయినింగు అయిన అర్ట్స్ గ్రాజ్యాయేటు. సివిక్స్, హిందీ హెచ్చు తరగతులకు బోధించవలెను. ఇంగ్లీషు ఎం. ఏ. కు ప్రత్యేకత గలదు. (బి) బి. టి. లేక దానికి సమానము (సి) అనుభవముగలవారికి ప్రత్యేకత గలదు. (డి) పై తరగతులకు ఒరియా, ఇంగ్లీషులో బోధింపవలెను. (ఇ) ఎన్నుకొనబడిన అభ్యర్థులు, ఉద్యోగములో భాయువరుచబడుటకు ముందుగా, మెట్రిక్ స్థాండర్డులో హిందీ పరీక్ష కావలెను.

కేటగిరీ (22): బిలాస్‌పూరులో (ఇంగ్లీషు మీడియం) మిడిల్ మిక్సెడ్‌స్కూలు నకు సిస్టెంటు టీచరు. భాలీల సంఖ్య—1 (ఒకటి)ఎస్.టి.లకు.ఎస్.సి.లుకూడా దరఖాస్తు చేయవచ్చు. అర్హతలు : ట్రెయినింగు అయిన ఆర్ట్స్ గ్రాడ్యుయేటు. ఇంగ్లీషు మీడియంలో బోధించవలెను. ఇంగ్లీషు మీడియం స్కూలులో అనుభవము, స్కౌటింగ్ ఎన్. సి. సి; ఎ. సి. సి. (ట్రెయినింగు, హిందీ తెలిసియుండడము మంచిది.

కేటగిరీ (23): ఖరగ్‌పూర్—బాలికల పాఠశాలకు అసిస్టెంటు (మ్యూజిక్)ఉపాధ్యాయిని. భాలీల సంఖ్య—1(ఒకటి)ఎస్.సి. లకు మాత్రము. ఎస్. టి. లు కూడా దరఖాస్తు చేయవచ్చును. అర్హతలు : మెట్రిక్యులేషన్ లేక దానికి సమానము. మరియు గుర్తించిన ఇన్‌స్టిట్యూటునుండి పొందిన మ్యూజిక్ డిప్లమా, బెంగాలీ మీడియంలో బోధించగల నేర్పు వుండవలెను.

కేటగిరీ (24): ఆంధ్ర బాలుర ప్రైమరీ స్కూలులకు అసిస్టెంటు టీచరు. భాలీల సంఖ్య—1(ఒకటి)ఎస్.సి.లకుమాత్రం. ఎస్. టి. లు కూడా దరఖాస్తు చేయవచ్చును. అర్హతలు : ట్రెయినింగ్ అయిన మెట్రిక్యులేటు లేక దానికి సమానమైన అర్హత—క్రింది తరగతులలోఉర్దుబోధింపగల నేర్పువుండవలెను.

కేటగిరీ (25): ఆంధ్ర బాలికల హైస్కూలులకు అసిస్టెంటు ఉపాధ్యాయిని. భాలీలసంఖ్య—1(ఒకటి)ఎస్.సి.లకు మాత్రము ఎస్. టి. లు కూడా దరఖాస్తు చేయవచ్చు. అర్హతలు: ట్రెయినింగ్ అయిన మెట్రిక్యులేటు లేక దాని సమానమైన అర్హత, తెలుగు మీడియంలో బోధింపగల నేర్పు వుండవలెను.

కేటగిరీ (26): బోజడి మిక్సెడ్ హైస్కూలునకు ఒక అసిస్టెంట్ టీచరు. భాలీలసంఖ్య—1(ఒకటి)ఎస్.సి.లకుమాత్రము. ఎస్.టి. లు కూడా దరఖాస్తు చేయవచ్చు. అర్హతలు : తెలుగు మీడియంలో బోధింపగల ట్రెయినింగ్ పొందిన మెట్రిక్యులేటు లేక దానికి సమానము. ఎ పి పి ట్రైనింగుపొంది వుండవలెను.

కేటగిరీ (27): టాటా మిక్సెడ్ మిడిల్ స్కూలులో ఒక అసిస్టెంటు టీచరు. భాలీల సంఖ్య—1(ఒకటి)ఎస్.సి.లకు. ఎస్. టి. లు కూడా దరఖాస్తు చేయవచ్చు. అర్హతలు : ట్రెయినింగు అయిన మెట్రిక్యులేటు లేక దానికి సమానమైన అర్హత—ఒరియాలో బోధించగల నేర్పు.

కేటగిరీ (28): టాటా మిక్సెడ్ మిడిల్ స్కూలులో ఒకఅసిస్టెంటుటీచరు.భాలీలసంఖ్య 1(ఒకటి)ఎస్.సి.లకుఎస్.టి.లుకూడాదరఖాస్తు చేయవచ్చు. అర్హతలు: ట్రెయినింగు అయిన మెట్రిక్యులేటు లేక దానికి సమానమైన అర్హత—తెలుగులో బోధింపగల నేర్పు.

కేటగిరీ (29): బిలాస్‌పూర్ బాలికల ప్రైమరీ స్కూలులో అసిస్టెంటు టీచరు. భాలీలసంఖ్య—1(ఒకటి)ఎస్.సి.లకుఎస్. టి.లు కూడా దరఖాస్తు చేయవచ్చు. అర్హతలు: ట్రెయినింగ్ అయిన మెట్రిక్యులేటు లేక దాని సమానమైన అర్హత, హిందీలో బోధింపగల నేర్పు వుండవలెను.

కేటగిరీ (30): సైన్‌పూరు బాలికల ప్రైమరీ స్కూలులకు అసిస్టెంటు ఉపాధ్యాయిని.భాలీల సంఖ్య—1(ఒకటి)ఎస్.టి.లకు. ఎస్. సి. లు కూడా దరఖాస్తు చేయవచు. అర్హతలు : ట్రెయినింగు అయిన మెట్రిక్యులేటు లేక దీనికి సమానమైన అర్హత మరియు హిందీ మీడియంలో బోధించగల నేర్పు వుండవలెను.

(7) నుండి (30) వరకు గల కేటగిరీలకు దరఖాస్తుచేయు అభ్యర్థులు ముఖ్యముగా గమనించవలసిన విషయము :

1. మయస్సు. అభ్యర్థుల వయస్సు 20 & 45 సంవత్సరాలకు మధ్య
2. జీతం స్కేలు
   (ఎ) కేటగిరీ (7) నుండి (21) వరకు రూ. 170—380 —(ఎఎస్)
   (బి) కేటగిరీ (22) రూ. 160—300 —(ఎఎస్)
   (సి) కేటగిరీ (23) నుండి (30) వరకు రూ. 118—225 (ఎఎస్)

క్రీడారంగం

రావల్పిండి క్రికెట్ పోటీ "డ్రా"గా సమాప్తి

ముష్టాక్, రస్సెల్‌ల ప్రతిభ

రావల్పిండి, అక్టోబర్ 15 :

ఎమ్. సి. సి. (ఇంగ్లండు క్రికెట్) జట్టుకు, ప్రెసిడెంట్ ఎలెవెన్ టీముకు మూడు రోజులపాటు ఇక్కడ జరిగిన క్రికెట్ పోటీ "డ్రా"గా అంతమైంది. మొత్తంమీద ఎమ్. సి. సీని ఈ పోటీ చివరివరకు కలత పెట్టిందనే చెప్పక తప్పదు.

పోటీస్కోరుసంగ్రహస్వరూపమిది:

ప్రెసిడెంట్ ఎలెవెన్ - మొదటి ఇన్నింగ్స్-208.

ఎమ్ సి. సి. మొదటి ఇన్నింగ్స్—197.

ప్రెసిడెంట్ ఎలెవెన్ : రెండవ ఇన్నింగ్స్ - ఎనిమిది వికెట్లకు "డిక్లేర్" చెయ్యగా 195.

(ముష్టాక్ మహమ్మద్ -102 ఔట్ కాలేదు, జియాయుల్లా-45, లాక్ 53 పరుగులకు ఐదు వికెట్లు నష్టపరిచారు)

ఎమ్. సి. సి : రెండవ ఇన్నింగ్స్-ఏడు వికెట్లకు 154.

(రస్సెల్ -72, రిచార్డ్‌సన్-80.)

డబుల్స్‌లో ఇటలీ విజయం

రోమ్, అక్టోబరు 15 : డేవిస్‌కప్ టెన్నిస్ అంతర్ మండలం ఫైనలులో అమెరికాపై ఇటలీ నేటికి 2-1 మ్యాచీల ఆధిక్యత సంపాదించింది. నేడు ఇటలీ డబుల్స్ మ్యాచీ గెలుచుకొనడంవల్ల ఈ ఆధిక్యత సిద్ధించింది.

ఇంకా రెండు సింగిల్స్ పోటీలు జరుగవలసి వున్నది.

నేడు డబుల్సులో ఇటాలియనులు శ్రీ పీటాంజిలి, శ్రీ సిగోలా అమెరికనులు శ్రీ రీడ్, శ్రీ డెల్‌లను 6-4 3-6, 6-3, 6-2 సెట్లతో ఓడించారు.

దులీప్‌ట్రోఫీ

బరోడా, అక్టోబరు 15: దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటులో మండల సెమిఫైనలులో పశ్చిమ మండలం, మధ్యమండలాన్ని ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించింది.

ఇవిఫైనలుపోటీ పశ్చిమ, దక్షిణ మండలాలను బొంబాయిలో అక్టోబరు 20 నుంచి జరుగుతుంది.

వారెల్ నాయకత్వం

జార్జిటవున్ ((బిటిష్ గయానా), అక్టోబరు 15: వచ్చే మార్చినుంచి వెస్ట్ ఇండీస్‌లో జరుగనున్న వెస్ట్‌ఇండీస్-భారత్ క్రికెట్ పోటీలలో వెస్టిండీస్ జట్టుకు నాయకత్వం వహించేందుకు శ్రీ ఫ్రాంక్ వారెల్ అంగీకరించారు.

బొంబాయికి టేబుల్ టెన్నిస్ బిరుదు

కాన్పూర్, అక్టోబరు 15:— నేడిక్కడ అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్‌పోటీలలో ఫైనలులో బొంబాయి, జాదవ్‌పూర్‌ను 8-0 మ్యాచీలతో ఓడించి ఛాంపియన్‌షిప్ నిలబెట్టుకొన్నది.

స్త్రీల ఫైనల్సులో పూనా ఢిల్లీపై 3-2 మ్యాచీలతో విజయం సాధించింది.

హైదరాబాద్, కలకత్తా జట్లు పోటీ "డ్రా"

డి. సి. ఎమ్. పుట్‌బాల్ పోటీ

న్యూఢిల్లీ, అక్టోబరు 15: నేడిక్కడ డి. సి. ఎమ్. ఫుట్‌బాల్ టోర్నమెంటు రెండవ సెమిఫైనలులో హైదరాబాద్ జట్టు సెంట్రల్ పోలీస్ లైన్స్, కలకత్తాటీము మహమ్మడన్ స్పోర్టింగ్‌తో సమఉజ్జీ కాగలిగింది. రెండుజట్లు చెరిఒకగోలు చేసినవి.

కృష్ణలంకలో చెడుగుడు పోటీలు

విజయవాడ, అక్టోబరు 14: తొమ్మిదవ లేదీన కృష్ణలంక, 29వ వార్డు యువజన సంఘ కార్యవర్గం సమావేశము జరిగింది. దసరామార్టి పోత్సవ సందర్భంలో నవంబరు 5, 6, 7 తేదీలలో చెడుగుడు, నాటికలు, వక్తృత్వ పోటీలు జరుపుటకు నిర్ణయించబడింది. చెడుగుడు—సీనియర్, జూనియర్ టీములు, ప్రవేశరుసుంతో తమ పేర్లను ది 1-11-61 లోగానున్నూ, నాటక పరూజాలు రుసుము స్క్రిప్టు, రచియత అనుమతులతో ది. 28-10-61 లోగానున్నూ వక్తృత్వ పోటీలలో పాల్గొనువారు రుసుంతో తమ పేర్లను ది. 3-11-61 లోగానున్నూ శ్రీకార్యదర్శి,యువజనసంఘానికి అందజేయాలని, ఇతర వివరములకు శ్రీకార్యదర్శి యువజన సంఘం, కృష్ణలంక నుండి పొందవచ్చునని శ్రీ కె. రామి నీడు (కార్యదర్శి) తెల్పుతున్నారు.

రాజమండ్రి లోకసభ సీటుకు జనసంఘ అధ్యక్షుని పోటీ

రాజమండ్రి, అక్టోబరు 8 : నిన్న అఖిల భారత జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళు ఉపాధ్యాయ రాజమండ్రికి వచ్చారు. వారికి స్థానిక జనసంఘ సభ్యులు ఘనస్వాగత మిచ్చారు.

విక్రమపోలులో రాజమండ్రి లోకసభ నియోజకవర్గానికి చెందిన రాజమండ్రి—బూరుగుపూడి—కోరుకొండ—జగ్గంపేట ప్రత్తిపాడు—పెద్దాపురం—తుని శాసనసభ నియోజకవర్గాల జనసంఘ ప్రతినిధుల సమావేశం శ్రీ అవసరాల రామారావు (భారతీయ జనసంఘ అధ్యక్షులు) అధ్యక్షతను జరిగింది. జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ నేలూరి వెంకట్రామయ్య స్వాగతమిస్తూ, జిల్లాలో పార్టీ నిర్మాణం గురించి తెల్పారు. జనసంఘ అభ్యర్థులు శ్రీ దామోదరావు రాజమండ్రినుంచి లోకసభకు పోటీ చేస్తారని వెల్లడించారు.

అధ్యక్షత శ్రీ సుబ్రహ్మణ్య పైదానంతో జరిగిన బహిరంగ సభలో జనసంఘం ఎందుకు పోటీచేస్తుందో వివరించారు. స్వతంత్ర పార్టీవారు ప్రతిపక్షంగా వుండటమంటే అది ఒక్క జనసంఘమేనన్నారు. వైదేశిక ఆక్రమణ ప్రాంతాన్ని—పాకిస్తాన్ ఆక్రమిత ప్రదేశాన్ని తిరిగి తీసుకోలేకపోయినందుకు కాంగ్రెసు ప్రభుత్వాన్ని విశదంగా విమర్శించారు. (స్వ. వి.)

మార్కెట్ ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, అక్టోబర్ 16 :

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. నవ్వబియ్యం	66.50/78
2. దొడ్డుబియ్యం	53.50/57
3. అక్కులబియ్యం	56/61
4. సంబరు 19 బియ్యం	57/60
5. గొట్టిబియ్యం	50/52
6. నెం. 24 బియ్యం	60/68
7. ఎస్. కె. కే. బియ్యం	66/67
8. కుసుమ బియ్యం	60/61
9. కె. 12 బియ్యం	65/66
10. ఢిల్లీ భోగాలు బియ్యం	62/62.50
11. తెల్ల జొన్నల	36/40
12. చాప్తి జొన్నల	31/36.25
13. పచ్చ జొన్నలు	29.00
14. పసుపు	110/120
15. కందులు	42/44
16. ఎర్ర కందులు	34.50/36
17. పెసల	36.40
18. మినుములు	53/54.75
19. లంకలు	
20. శనగలు	44/45.50
21. ఉలవలు	32.25/33
22. బెల్లము	25/35
23. మిర్చి	95/150
24. వింతపండు	66.50/100
25. ఉల్లిగడ్డ	30/44.45
26. గోధుమలు	56/61
27. ఎర్ర గోధుమలు	
28. మక్క గోధుమలు	
29. కునుములు	42/44.50
30. నువ్వుల	95/105
31. ఇలాతి పలుకు చిన్నవి	60/73
32. ఇలాతి పప్పు పెద్దది	105/106
33. ఆముదాలు	60/63
34. పత్తి గింజలు	30/33.50
35. నూనె	18/18.37
36. పెద్ద కందిపప్పు	59/61
37. చిన్న కందిపప్పు	50/52
38. పెసరపప్పు	75/76
39. శనగ పప్పు	55/56.50
40. సీన శనగ పప్పు	54/55
41. మినపప్పు	51/55
42. లంక పప్పు	38/41
43. ధనియాలు	66/67
44. ఇలాతికాయ	42.50/56

బంగారు మార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 16: నముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	145.75
2. ఆశోక చీవుల	146.00
3. నవరసు	95.00
4. వెండి 100 తులాలు	,236.50
5. వెండి చిల్లర తులం	2.40

మద్రాసు

మద్రాసు, అక్టోబర్ 16

నవరసు (8 గ్రాములు)	రు. 98.00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 127·00
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 124.75
వెండి దిమ్మెలు రెడ్డి (1 కిలో (గ్రాం)	రు. 208.50
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.15

వేరుశనగ నూనె (100 కిలో గ్రాం)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్ పెల్లర్ 3 యస్. యం. ఎ. రెడి	రు. 172.80

ఆముదం 226.80 కిలోగ్రామ్:

తిరువత్తూరు	రు. 360.00

వేరుశనగపప్పు 80 కిలోగ్రామ్

వేరుశనగ కాయల (కొత్తవంట) (16.5 కిలోగ్రామ్)	70—00
ట్రిలన్ యం. యస్.	రు. 42—00
ఆరోక్	రు. 41—00
రాజా	రు. 41—00

చక్కెర

పారి 100 కి. గ్రాముల బస్తా రు. 116—2g

మిరపకాయలు (1 కిలోగ్రాం) రు. 2—35

రాయబారి లక్షణాలు: గాల్‌బ్రెయిత్ అభిప్రాయం

ఎర్నాకులం, అక్టోబర్ 14: పత్రికా విలేఖరులను కలుసుకునే రాయబారి రెండు సమస్యలు ఎదుర్కోవాల్సి వుంటుందని అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెయిత్ నేడు విలేఖరులతో అన్నారు.

మొదటిది: అతగానికి అంతగా ఏమీ తెలియగు. తెలిసందాంట్లో చాలా రహస్యం. రెండవది: అంతా తెలిసినట్లు ప్రతిలవార్లను నమ్మించగలిగే నేర్పు అలవడివుండుటం; నిజానికి దేన్ని గురించీ ఎక్కువగా తెలియక పోయినా సరే.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

బుధవారం, అక్టోబరు 18 :

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ సమగ్రమంగళ శ్లోకం 6-35 భక్తి రంజని జేవీసుతి నవరాత్రి ప్రత్యేక కార్యక్రమము 6-55 కార్యక్రమ వివరణ 7-15 ఎస్. రాధ, ఎస్. నాగలక్ష్మి 7-45 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, రాగ అసావేరి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే)

కావలెను

గృహనిర్మాణములో అనుభవము గల మేస్త్రీలు, ఓవర్సీయర్లు, సూపర్ వైజర్లు, అకౌంటెంట్లు కావలెను. పూర్తి వివరములతో: దుర్గారామ్ ప్రసాద్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ 4, నకు దరఖాస్తులు పంపవలెను.

మిషనరీ అమ్మకము

(2) రెండు కోడ్ డోర్ ఎన్ పెల్లర్లు కంటాక్ట్ అమ్మబడును. వివరములకు: మార్గబంధు, నెం. 212, లింగి చెట్టి వీధి, మద్రాసు-1, కు వ్రాయండి.

ఫిలింస్ డివిజన్

వార్తావలనచిత్ర ప్రదర్శనములు పిల్లల థియేటరు, మౌంట్ రోడ్. 1961 అక్టోబరు 16నుండి 19వరకు ప్రతిదినము పూటకు 6 గంటలకు

ప్రోగ్రాము

మధ్యప్రదేశ్ నందలి యాత్రీకులరమ్య ప్రదేశాలు (రంగుల్లో); పర్వతముల పిలుపు: నాకాప్రయాణములో అద్భుతములు; గాలిపైన; నేటి భారతవార్తా చిత్రాలు. ప్రవేశపు రేట్లు: 25 న. పై.

ఆఫ్రికా నుండి సామ్రాజ్యవాదులకు ఉద్వాసన

తూర్పు మధ్యఆఫ్రికాదేశనాయకుల నిర్ణయం: ఐకమత్యమే అణుబాంబు అని బండా హెచ్చరిక

డార్ ఎస్ సలాం, అక్టోబరు 15:

తూర్పు మధ్య ఆఫ్రికాదేశ నాయకులు ఉన్నతస్థాయి సమావేశం ఆఫ్రికా ఐక్యత కూ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని టాంగన్యికా ప్రధాని శ్రీ జూలియస్ న్యీరీరీ, న్యాసాలాండ్ నాయకుడు డా॥ హేస్టింగ్స్ బండా నేడు వెల్లడించారు.

తూర్పు ఆఫ్రికా ఫెడరేషన్ విషయాన్ని ప్రత్యేక సమస్యగా చర్చించలేదనీ, ఉగాండా నాయకులు సమావేశానికి రాజాలక పోవటమే అందుకు కారణమని అయన అన్నారు. 'శ్రీ కెన్యట్టాతో చర్చించే అవకాశాన్ని వినియోగించుకున్నాం. ఇలాంటి సమావేశాలు ఇంకా ఎక్కువగా జరుగాలని అందరూ అంగీకరించారు. ఐకమత్యంలో మాకందరికీ విశ్వాసం ఉంది. అది ఏరకపు ఐకమత్యంగా ఉండాలో చర్చిస్తాం' అని ఆయన అన్నారు.

ఇంకా స్వాతంత్ర్యం పొందని దేశాల కొరకు పోరు సాగించవలసినఅవసరాన్ని వివరించి ఉరుండీలో సామ్రాజ్యవాదుల ఎత్తులే ప్రధాని బూయా రవ్వగసోర్ బాత్యికు దారితీశాయనీ ఆయన అభిప్రాయపడ్డారు.

కెన్యా, న్యాసాలాండ్, ఉత్తరరొడీషియా, తదితర ప్రాంతాలు త్వరలో స్వతంత్రం పొందేటట్లు చూడాలనే శ్రీ న్యీరీరీ అభిప్రాయంతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని జేమో కెన్యాట్టా అన్నారు.

ఈ వారాంతంలో జరిగిన చర్చలపై వ్యాఖ్యానిస్తూ డాక్టర్ హేస్టింగ్స్ బండా 'తూర్పు మధ్య ఆఫ్రికాలలో జరిగిన సమావేశాలలో ఇది మహత్తరమైనది' అన్నారు.

'సామ్రాజ్యవాదం, వలసతత్వం అంతరించాలనే విషయంలో అందరం ఏకీభవించాం. దీనిని సాధించటానికి మావద్దనున్న ఒకేఒక ఆటంబాంబు ఐకమత్యం' అని ఆయన అన్నారు.

దాస్య శృంఖలను ఛేదించేసమయమొచ్చింది

'ఆఫ్రికనులు దాస్య శృంఖలలను ఛేదించే సమయం వచ్చింది' అని కెన్యా జాతీయ నాయకుడు జోమో కెన్యాట్టా నేడు మొంబాసాలో ఒక బహిరంగ సభలో ప్రసంగించారు.

ప్రథమంగా తూర్పు ఆఫ్రికా సమైక్యమై, సమాఖ్యగా రూపొందాలనీ, ఆ తరువాత ఆఫ్రికా అంతా ఒకటి కావటం తమ అభీష్టమనీ శ్రీ కెన్యాట్టా అన్నారు.

'త్వరలోనే ఆఫ్రికా నుండి వలసతత్వాన్ని తుడిచిపెట్టటం జరుగుతుంది. భగవంతుడు ఆఫ్రికాను మనకు ప్రసాదించాడు. కనుక మనలను త్వరలో మేమే మనం పరిపాలించుకుంటాం.'

'ప్రజలంతా ఒకటే. ప్రపంచంలో ప్రథమంగా ఏ దేశంలో నాగరికత పరిఢవిందో ఆ దేశీయులను విద్యారహితులనటం పొరపాటు' అని శ్రీ కెన్యాట్టా అన్నారు.

తూర్పు, ఆఫ్రికా ఫెడరేషన్ పెచ్చులు జరుపటానికి ఆహ్వానం వస్తే తమ దేశం అందుకు అంగీకరిస్తుందని సోమాలీ రిపబ్లిక్ అధ్యక్షుడు సోస్మాన్ నేడు నైరోబీలో అన్నారు.

కాంగ్రెస్‌పై ముస్లిం లీగ్ ఆరోపణలు

కేరళలో ప్రజాస్వామ్య కలయిక పిచ్చిత్తి చేస్తోందట

కాలికట్, అక్టోబరు 15: కాంగ్రెస్ పార్టీ ముస్లిమ్ లీగ్ సంస్థ అనుసరిస్తున్న విధానాన్నే ముస్లింలీగ్ ఆ పార్టీయేతర అనుసరిస్తుందని, ఇటీవల బాధ్యతకలిగిన కాంగ్రెసు నాయకులు చేస్తున్న ప్రకటనలు, అనుసరిస్తున్న ధోరణి ఈ నిర్ణయం తీసుకొనడానికి కారణమయినట్లు కేరళ ముస్లిమ్ లీగ్ కార్యవర్గం నేడొక తీర్మానంలో తెలియజేసింది.

కాంగ్రెసుపార్టీ అధికారాన్ని చేపట్టిన దగ్గర్నుంచి ప్రజాస్వామిక కలయికను (కాంగ్రెసు, పి. ఎస్. పి లీగ్ విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తోందని, కేరళ ప్రజాభిప్రాయానికిది విరుద్ధమని తీర్మానంలో పేర్కొన్నారు. మత తత్వమనే కంకతో ముస్లిమ్ లీగ్‌ను పదే పదే విమర్శించడమే కాంగ్రెసు విధానంగా కలిపిస్తోందని, కుటిపురం ఉప ఎన్నికలో లీగ్ యిచ్చిన ప్రజలకుగల వైఖరి వల్ల దేశంలో జాతీయ ఐక్యతకు, మత సామరస్యానికి లీగ్ నిలుస్తుందని నొక్కాం.

ఉత్తరప్రదేశ్ సంఘటనలను గురించి రాబోయే ఎన్నికలలో ఇతర పార్టీలతో కలయికను గురించి మరికొన్ని తీర్మానాలు చేశారు.

పార్లమెంటుకు జయపూర్ రాణీ పోటీ

స్వతంత్రపార్టీ అభ్యర్థిగా

జయపూరు, అక్టోబరు 15: జయపూరుమహారాణి గాయత్రీదేవి, జయపూరునుంచి పార్లమెంటుకు స్వతంత్ర పార్టీ తరఫున పోటీచేయనున్నారని, ఆ పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ సుపానీ తెలియజేశారు.

విశాఖలో బస్సుకిందపడి అయిదేళ్లపాప మరణం

విశాఖపట్టణం, అక్టోబరు 16: ఆంధ్ర విశ్వవిద్యాలయం బస్సులలో ఒకదానికింద నేటి ఉదయం కనకపాం మార్కెట్ సమీపంలో అయిదేళ్ళపాప పడి మరణించింది. (స్వ. వి.)

పోలెండ్ అధ్యక్షుడు శ్రీ అలెగ్జాండర్ జబాల్కీ ఢిల్లీలో పొరపాటున్నాడం జరిగింది.

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

నేటి విరాళాలు

మద్రాసు, అక్టోబరు 16: శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

శ్రీశైల జీర్ణోద్ధరణ సంఘ సభ్యుడు (గుంటూరు, శ్రీ పోతిరెడ్డిపల్లి వెంకట కృష్ణయ్య ద్వారా వసూలైనది రు 215 వివరాలు:

శ్రీ రామానంద సరస్వతీ స్వామి (చెల్లంకొండ స్వామిజీ 116-00
కుప్పా రుక్మిణమ్మ, కుంబవరం 50-00
సి. వి. ఆర్. శర్మ (హైదరాబాద్) ద్వారా వసూలైన విరాళాలు: టి. జి. వి. నాయుడు,
హైదరాబాద్ 50-00
ఆర్. లక్ష్మీకాంత రెడ్డిప్ప కర్నూలు 5-00
మండలి సుబ్రహ్మణ్యం, రేపల్లె 5-00
కట్టెంకమలమ్మ, కొత్తపేట-తెనాలి రు 10; బడుగు కృష్ణమూర్తి, పెదారాపూరు (తెనాలి) 10; ఆర్. వెంకటేశ్వర్లు, సింగరాయకొండ; ఆర్. గోవిందస్వామి, కొల్లగుంట (కలిసి) 5-15; కె. ఎం. పోమయాజి, హైదరాబాదు 5; పి. జి. కృష్ణయ్య, విజయవాడ 5; టి. మాణిక్యాలరావు, ఏలూరు 5; ఎ. ఎస్. ఎన్. ప్రసాద్, నెల్లూరు 5; టి. అప్పల నరసింహం, విశాఖపట్నం 5; వి. వి. నరసింహమూర్తి, శ్రీమతి వి. సీతాబాయమ్మ, తిరువళిక్కేణి, మద్రాసు చెరొక 1; ఆర్. వి. రామారావు, బాదుపురం 2; సి. సత్యనారాయణ, గద్దియన్నారం (హైదరాబాద్) 2; సి. సత్యనారాయణమూర్తి, పూనా 1-09; చావలి సన్యాసమ్మ, శృంగవరపుకోట; చి॥ జి. వి. సూర్యనారాయణరావు, కూకగూడా-హైదరాబాద్; అంగేల సూర్యనారాయణ, సోడాపాలెం; తాడిపర్తి వెంకటేశ్వర్లు, విజయవాడ (తలా రు 1);

నేడు 16 వ తేదీ మనియార్డర్ల ద్వారా అందిన మొత్తం 144-59. (వివరాలు రేపు ప్రకటించబడును.)

నేటి మొత్తం	431-83
పాత మొత్తం	60,328-59
వెరసి	60,760-42

మొన్నటి విరాళాలు

మొన్న 14 వ తేదీ మనియార్డర్ల ద్వారా అందిన రు 105-99 కు వివరాలు:

గంజే చంద్రశేఖరి అండ్ బ్రదర్స్, నారాయణపేట 25-00
సి. ఈశ్వరరెడ్డి, ఎర్రగుడి రు 10; టి. ఆర్. రెడ్డి, మిడుతూరు 10; టి. బాలసరస్వతిశర్మ 2; 8 వ తరగతి బి. సెక్షన్ విద్యార్థులు 2-23; 5 వ తరగతి బి. సెక్షన్ విద్యార్థులు 2 (పోరుమామిళ్ల తెలుగు ఉన్నతి పాఠశాల); కొత్తి సుబ్బారావు, భీమవరం 5; శ్రీ జ్ఞానవాణి, విరుపూరు 3; పి. గాయత్రీదేవి, విరుపూరు 2; వి. వెంకటనారాయణ, సింగనమల 5; జొన్నలగడ్డ నారాయణస్వామి అండ్ సన్స్, సింగనమల 5; డా॥ ఎ. నారాయణశెట్టి, కర్నూలు 5; విజయనరసింహం, చెంగుళూరు 5; పసింరెడ్డి శేషమ్మ, పార్వతీపురం 4-85; వెన్నలకంటి బ్రదర్స్, పొంటిమిట్ట 3; డా॥ గుడిమెట్ల సత్యనారాయణరెడ్డి అండ్ కంపెనీ, విజయవాడ 1; జాగీ వరదా దుర్గారావు, విజయవాడ 2; కొమ్మనంటి వెంకటసత్యనారాయణ, కైకలూరు 2; ఎం. సుబ్బారాయుడు, బస్వాలి 2; పి. సుబ్బారాయుడు, నంద్యాల 2; జి. పుల్లయ్య ఎమ్మిగనూరు 1-16; టి. రాముడు, ఎమ్మిగనూరు 1-16; పట్లమాని సూర్యప్రకాశం, కొప్పూరు 1-10; ఎన్. ప్రభాకరరావు, ఎల్లేశ్వరము 1; పాలగిరి ఓబులరెడ్డి, పొరాయిపల్లి 1; మదూరి సుబ్బారావు, మద్రాసు 1; కొమురగిరి మురళీకృష్ణ మోహన్, చెంగుళూరు 1-00.

గమనిక

12-10-61 తేదీ పత్రికలో 10 వ తేదీ మనియార్డర్ల ద్వారా వసూలైన రు. 457-15 ల వివరాలలో:-సూరీ వెంకట సుబ్బారావు, హైదరాబాద్; కంభర్ల గోపాల కృష్ణమూర్తి, మండపేట; కనమర్ల పూడి గురవయ్యశెట్టి అండ్ సన్స్, జహీరాబాదు; మకం వీర మల్లి భాగ్యనళిర్మ, తాడిపత్రి; పి. సూర్యకుమారి, బి. ఎస్. సి. సర్నపూర్; ఎం. రాధాకృష్ణమూర్తి, గుడివాడ; ఎన్. బి. ఇమామ్, కందుకూరు (తలా రు 1-16) అని వున్నది. (తలా రు 2) అని గమనించవలెను—సం.]

గమనిక

విరాళములు ఆంధ్రపత్రిక, 7 తంబుచెట్టివీధి, మద్రాసుకు పంపవలెను.

★

కవర్లలో డబ్బుపెట్టి పంపరాదు. అట్లా పంపడము చట్ట విరుద్ధమని గ్రహించవలెను.

మండులమ్మే వారికొక శుభవార్త!

హ్యూలెట్స్ మిక్చర్ అమ్మకానికి ఎక్కువ బోనస్



కొ॥ కొండపర్వరంపూరా పరా - దీపావళిలోగా మీ హ్యూలెట్స్ మిక్చర్ అమ్మకానికి ఎక్కువ బోనస్ ఇవ్వదలచామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

ఇందులకు మీరు చేయవలసిందేమంటే!

1961 అక్టోబరు 10వ తేదీనుంచి డిసెంబర్ 15 వ తేదీలోగా మీ అమ్మకానికి సరఫరా హ్యూలెట్స్ మిక్చర్‌కోసం మా దిస్ట్రిబ్యూటర్లవద్ద ఆర్డరివ్వండి. సూటిగా మీ మిత్రే 5% బోనస్‌కోసాలు మీకు అదనంగా 5% బోనస్ లభిస్తుంది. అంటే మీకు కావలసినంత హ్యూలెట్స్ మిక్చర్ మీకు ఇవాడు దరకంటె సుమారు 10% తక్కువ దరకు లభిస్తుందన్నమాట!

ఇంకా వివరాలకోసం మమ్మల్నిగాని మా దిస్ట్రిబ్యూటర్లనుగాని అడిగి తెలుసుకోండి.

ఒక్క నిముషంమాత్రం మరిచిపోకండి! అదనపు బోనస్‌ను పొందే సదవకాశం 1961 అక్టోబరు 10వ తేదీ నుంచి 15వ తేదీ లోగా ఆర్డరు పంపేవారికే లభిస్తుంది. కనుక త్వరపడండి.

ఏ. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
96-ఎ, నైనియప్ప నాయక్ స్ట్రీట్, మదరాసు-3

JWT/CIH-1573

వనస్పతికి రంగు వేయకూడదు

అనుటకు 3 కారణములు

వనస్పతికి రంగువేయాలంటూ కొరడము నెతిని వాడే వారికి శుద్ధమైన నెయ్యి లభించేలా చూచుటకు జరుగుతోంది. అలా చేస్తే, నేతిలో వనస్పతిని కల్తీ చేయుటకు వీలుండదని భావింపబడుతోంది. కాని ఆ అభిప్రాయము తప్పు మరియు దానిని ఆచరణలో పెట్టడము సులభసాధ్యము కాదు!

1. వేయుటకు ఎంచుకొన్న రంగు తీసివేయుటకు వీలు లేనిదిగా ఉండాలి. అలా లేకపోతే రంగువేయుట వలన ఏమీ ప్రయోజనము ఉండదు. విజయగా వక్కా అయిన రంగులు విషపు పదార్థములు మరియు అవి కేన్సర్‌ను కలిగిస్తాయని తెలిసిన విషయమే. వాటిని వనస్పతిలో కలుపుతే విద్యాహారములో వనస్పతిని వాడే లక్షలాది మంది ఆరోగ్యమునకు హాని కలుగుతుంది!

2. స్వదేశములో వివిధ ప్రాంతములలో తయారయే నేతికే వివిధ రంగులు ఉన్నాయి. ఈ రంగులలో కొన్ని వనస్పతికి సుందర రంగును వేసినా కూడ దానిని కనపడనీయనంత సుందరగా ఉంటాయి. అందువలన వనస్పతికి రంగు వేయడములోని ఉద్దేశము నెరవేరదు.

3. నేతిలో కల్తీ చేయుటకు వాడేది వనస్పతి ఒక్కటే కాదు, యితర పదార్థములు కూడ ఉపయోగింపబడతాయి. కాని, యీ పదార్థములన్నిటిలో వనస్పతి పోనికరము కాదు. ఎందుకంటే, అది శుద్ధమైన ఆహార పదార్థము. ఇంతవుల క్రొవ్వు వంటి యితర పదార్థములు అపరిశుద్ధమైనవి కనుక వాడదగినవి కావు. కల్తీ చేయుటకు వనస్పతిని వాడుటకు వీలులేక పోతే వీరివిడుమాటలేని కల్తీదారులు యిటువంటి పదార్థములను అధికాధికముగా నేతిలో కల్తీచేస్తారు.

వనస్పతి నిరపాయమైన, శుద్ధమైన మరియు పుష్టికరమైన ఆహార పదార్థము. కనుక వనస్పతికి రంగువేయుట, ఒక శుద్ధమైన ఆహార పదార్థము కల్తీకాకుండా ఉంచడమునకు మరియొక శుద్ధమైన ఆహార పదార్థమును కల్తీ చేయుటతో సమానము అవుతుంది!

వనస్పతిలోనే ఒక నిరపాయమైన కనపడని రంగు ఉంది

వనస్పతిలోని నువ్వుల నూనె హానికరమైనది. కనపడని రంగువలె పని చేస్తుంది. ఒక సులభమైన రసాయనిక పరీక్షతో ఆ రంగు తప్పకుండా కనపడుతుంది. కనుక యింక వనస్పతికి వేరే ఏ యితర రంగును వేయుటకు అవసరమే లేదు!

వనస్పతి వంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి

అల్బేనియా - అల్జీరియా - అర్జెంటినా - ఆస్ట్రేలేషా - ఆస్ట్రియా - బెల్జియం - బ్రెజిల్ - బ్రిటిష్ ఈస్ట్ ఆఫ్రికా - బల్గేరియా - బర్మా - కెనడా - సెంట్రల్ ఆఫ్రికన్ ఫెడరేషన్ - చెకొస్లొవేకియా - డెన్మార్క్ - ఇథియోపియా - ఫిన్లెండ్ - ఫ్రాన్స్ - పూర్వ మరియు పశ్చిమ జెర్మనీ - గ్రీస్ - హంగేరీ - భారత దేశము - ఇరాన్ - ఇరాక్ - ఐర్లండ్ - ఇజ్రయెల్ - ఇటలీ - జపాన్ - లిబియా - మలయా - మెక్సికో - మొరొక్కో - నార్వే - నైజీరియా - హాలెండ్ - పాకిస్తాన్ - పోలెండ్ - పోర్చుగల్ - రుమేనియా - సౌదీ అరేబియా - స్వీడెన్ - స్విట్జర్లెండ్ - టర్కీ - యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా - రష్యా - యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ - ఇంగ్లండ్ - అమెరికా - యమన్ - యుగోస్లేవియా

ఇంకా ఎక్కువ వివరములకు దయచేసి యీ ఎడ్రసుకు వ్రాయండి:

ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
ఇండియా హౌస్, థిర్డ్ ఫ్లోర్, బొంబాయి

JWT-VHA 2494





ఎల్.ఐ.సి. బోనసు ప్రకటన

1959 మదింపు ఫలితములు

పూర్తి జీవిత బీమా	ఎండోమెంటు బీమా
రు. 16.00	రు. 12.80
వెయ్యి రూ. లకు సం॥ నకు	వెయ్యి రూ. లకు సం॥ నకు

1959 డిశంబరు 31 వ తేదీ నాటికి జరిగిన తమ ఆస్తి అప్పుల రెండవ మదింపు ఫలితముగా ఈ పై బోనసు రేట్లను ప్రకటించుటకు జీవిత బీమా కార్పొరేషను సంతసించుచున్నది. కార్పొరేషనుచే జారీచేయబడి, మదింపు తేదీ నాడు అమలులో వున్న లాభాలతోగల పట్టాలన్నిటికి ఈ బోనసు రేట్లు వర్తించును.

పూర్వపు కంపెనీలు జారీచేసిన లాభాలతోగల పట్టాలవిషయములో కేంద్ర ప్రభుత్వముచే ఆమోదించబడి, 1961 అక్టోబరు 14వ తేదీ భారత ప్రభుత్వ గెజెటులో ప్రకటించబడిన డిఫరెన్షియల్ బోనసు పథకము ప్రకారము వీటికి బోనసులు ప్రకటించబడినవి.

అన్ని పట్టాలకు వర్తించే బోనసు రేట్లు, 1957 డిశంబరు 31 వ తేదీకి జరిగిన మదింపు ఫలితముగా ప్రకటించబడిన రేట్లు ఒకటే.

ఈ ప్రస్తుత మదింపు తేదీనాటికి పట్టాలక్రింద బీమా చేయబడిన మొత్తము—బోనసులు, వార్షికముల క్రింద సంవత్సరమునకు రు. 105 లక్షలతో సహా—రు. 1,997 కోట్లు. ఈ మదింపు వల్ల తేలిన మొత్తం లాభములో అంచనా వేసిన ఆదాయపు పన్ను బకాయిలకు రు. 4.58 కోట్లును, మిగతలో ప్రభుత్వవాటా రు. 1.28 కోట్లును పోను, పట్టాదారులకు పంచుటకొరకు రు. 24.47 కోట్లు ఉపయోగించబడినది.

ఇంతకుముందు ప్రకటించినట్లు, మొదటి, రెండవ మదింపుల గురించిన బోనసు సూచన పత్రాలు సాధ్యమైనంత త్వరలో పట్టాదారులకు పంపబడును.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ASP/LIC/SP-19 TEL

గంటల పంచాంగం

శ్రీప్లవనామసం॥ ఆశ్వయుజ శు॥ అష్టమి 1961 సం॥ అక్టోబరు 17 మంగళవారం మం॥ అష్టమి రా. 9-10; ఉత్తరాషాఢ రా. 2-47; వర్జ్యం ప. 11-31 ల 1-3 మ.

శు॥ నవమి అక్టోబరు 18 బుధవారం బు॥ నవమి రా. 7-6; శ్రవణం రా. 1-22; వర్జ్యం ఉ. 6-33 ల 8-3 మ.

ఆంధ్రపత్రిక

ఒకటేయని దొనరించిన
పరపర యుత్రయము నవ
మనంబున కగు దా
రొకటుంబక నని పేయకునికి
నకాయంబము పరమదర్శనపథముం జెల్లన్.
(మహాభారతము)

శ్రీప్లవనామసం॥ ఆశ్వయుజ శు॥ అష్టమి
మంగళవారం

ప్రభుత్వోద్యోగుల జీతాలు; భత్యాలు

రేపు నవంబరు 1 నుంచి అమలులోకి వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తన క్రింద పనిచేసే గెజెటెడ్, నాన్ గెజెటెడ్ ఉద్యోగులకు కొత్తజీతాలు ఏర్పాటు చేసింది. అయితే ఇందువల్ల పై వర్గం వారికి బాగా తృప్తి కల్గవచ్చునేమో గాని క్రిందివర్గం ఉద్యోగులకు తృప్తి కలిగే సూచన కన్పించడంలేదు.

అందుకు కొన్ని కారణాలు: (1) క్రింది ఉద్యోగులు ఇన్ని సంవత్సరాలుగా కనీసం 1958 నుంచి - కోరుతున్నది ఒక్కటే; ఇప్పుడు ప్రభుత్వం చేసింది మరొకటి అయిపోయింది. (2) 1958 లో కొత్తజీతాలు అమలు జరిపిన పక్షంలో నుంచి జీవనవ్యయంలో వచ్చిన హెచ్చును ప్రభుత్వం గుర్తించినట్లు కనబడదు; (3) ఉద్యోగులలో వున్న వివిధ హోదాలమధ్యగల జీతాలతేడా పూర్వంకన్నా ఇప్పుడు హెచ్చి పడిగాని తగ్గలేదు. (4) జీతానికి గరిష్ఠ ప్రమాణం ఒకటి నిర్ణయించినా, కొన్ని కొన్ని సందర్భాలలో పూర్వపు గరిష్ఠపరిమితికిన్నీ ఇప్పటి పరిమితికిన్నీ ఆట్టే తేడా లేదు. (5) స్కేలు నిర్ణయించడంలో కనిష్ఠ, గరిష్ఠ ప్రమాణాలు పెరిగినచోట సాలుసరి హెచ్చింపులను కొన్ని సందర్భాలలో పూర్వంకన్నా కుదించడం జరిగింది. (6) ఇప్పుడు ఈ ఏర్పాటులోకూడా క్రొత్తగా చేరేవారికి పాతవారికి మధ్య వ్యత్యాసం చూపుతున్న లక్షణం ఇక్కడ వుంది. పాతవారికి 'వెయిటేజీ' ఏర్పాటు వుంటేనేగాని న్యాయం చేకూరని సందర్భాలూవున్నవి.

ఇప్పుడుజరిగినఏర్పాట్లలోఇవి గాకఇంకాకొన్నిలోపాలుకూడా వున్నాయి. ముఖ్యంగా కరువు భత్యాన్ని జీతంలో కల్పి వేసినట్లు కన్పించి ఉద్యోగులకు మేలు చేస్తున్నట్లు దూరిం చారు. అసలు ఇప్పుడు జరుగుతున్నది ఏమంటే ప్రభుత్వం కరువు భత్యాన్ని రెండుగా విభజించింది; ఆ రెండు భాగాలలో ఒకభాగాన్ని జీతంలో కల్పింది. మిగిలిన భాగాన్ని కరువుభత్యంగానే ఇవ్వడానికి నిర్ణయించింది. ఇందువల్ల పింఛనులు పుచ్చుకునేప్పుడునేమోకొన్ని మేళ్లు జరుగుతాయని ప్రభుత్వ వాదం. కాని ఆ పింఛను పుచ్చుకునే దాకా బండి పడవాలి గదా.

కేంద్రం తన గుమాస్తాలకు ఉద్యోగులకుఒకరకమైనజీతాలు ఇస్తున్నది; రాష్ట్రాలు మరో రకమైనజీతాలుఇస్తున్నాయి. ఈ రకమైనతేడాలు దేశంలో చాలా కాలంగాచెల్లుతూ వస్తున్నాయి. ఇప్పుడు తాము ఈకరువు భత్యాన్ని జీతంలో కలపడం కేంద్ర వేతన సంఘం సిఫార్సులను అనుసరించే చేసినట్లుప్రభుత్వం చెబుతున్నది. ఇది పైకి సమంజసంగా కన్పిస్తుంది. కాని కొంచెం లోతుకుపోయి ఆలోచిస్తే, ఈ తర్కం సహేతుకంకాదని తేలుతుంది. ఎందుచేతనంటే కేంద్ర ఉద్యోగికి, రాష్ట్ర ఉద్యోగికి జీతాల స్కేళ్ళు ఒకటికాదు. అట్లాగే కరువు భత్యపు రేట్లు కూడా ఒక్కటికాదు. అందువల్ల కేంద్ర వేతన సంఘం సిఫార్సులలో ఈ ఒక సిఫార్సును ఆమోదించి ఆ ప్రకారం రాష్ట్ర ఉద్యోగులకు న్యాయం చేకూరుస్తున్నామని చెప్పడం సబబు కాదనిపిస్తుంది. ఈ విషయాన్ని అటు కేంద్రము ఇటు రాష్ట్రాలు గుర్తించినా ఏమీ చేయలేక పోతున్నాయి. కాని ఈ విషచక్రాన్ని సక్రమంగా తేలిస్తేనేగాని దేశంలో ఉద్యోగి వ్యవస్థలో సమంజసమైన నైతిక ప్రవృత్తిఒకటిఏర్పడదు. దేశంలో అన్నిరంగాలలోనూ'సమ ప్రమాణ'సిద్ధాంతం అమలులోకిరావాలనే ప్రచారం ఒకటి వుంది. అయితేఉద్యోగుల జీతాల సందర్భంలో మాత్రం దాన్ని అనాదరం చేస్తున్నట్లు కనిపిస్తుంది.

ఉద్యోగులకువుండే ఇట్టి సమస్యలను చర్చించడానికి ప్రభుత్వం 'స్టాఫ్‌కౌన్సిల్స్'ను ఏర్పాటు చేసింది. ఉభయులు ఆమోదించిన ఆ ఏర్పాటువల్లప్రయోజనం అంతగా వున్నట్లు కన్పించదు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నిర్ణయాలను త్రోసిపుచ్చి ఆ వ్యవస్థ పనిచేయకుండా ప్రభుత్వం చేస్తున్నట్లు సిబ్బంది సంఘాలు ఆరోపణ చేస్తున్నాయి. ఈ పరిస్థితులలో సిబ్బందికి ప్రభుత్వానికిమధ్య అవసరమైన సయోధ్య ఎలా పెంపొందుతుందో చూడాలి.

ఈ సందర్భంలో ముఖ్యంగా ఇంకో విషయంచెప్పవలసివుంది. తక్కిన ప్రభుత్వోద్యోగుల సంగతి ఎట్లా వున్నా ప్రాథమిక ఉపాధ్యాయులకు, జాతీయం చేసిన "గ్రాంటు" స్కూళ్ల సిబ్బందికి సరిగా జీతాలు అందుతున్నట్లు కన్పించదు. ఆ విధమైన ఫిర్యాదులు చాలా వస్తున్నాయి. ప్రభుత్వం ఈవిషయం పట్ల శ్రద్ధవహించడం అతిముఖ్య విషయంగా కన్పిస్తున్నది. ఒక్కొక్క సందర్భంలో నాల్గు, అయిదు నెలల జీతాలు అందనివారు కూడా వుంటున్నారంటే వారి విషయంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న అశ్రద్ధ ఎటువంటిదో వ్యక్తం అవుతున్నది.

అస్సాం కాంగ్రెస్ ఎన్నికల సంఘం

మాజీ ఆర్థికమంత్రిరాజీనామా

గౌహతి, అక్టోబరు 11: అస్సాం మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెసు నాయకుడు బిరి శ్రీ జేశ్వోరశర్మ, శ్రీ సంజీవ రెడ్డి ఆదేశాలనుసరించి, ప్రదేశ్ కాంగ్రెసు, ఎన్నికల సంఘం నుంచి రాజీనామా యిచ్చారు. ఈ నిర్ణయం, శ్రీ బార్లింగ్ సమర్పించిన నివేదికను పరిశీలించిన తర్వాత జరిగినట్లు తెలుస్తున్నది.

అస్సాం శాసనసభ సభాపతి శ్రీ మహేంద్రమోహన్‌చౌధురీ ఏర్పడ్డ ఖాళీలో నియమింపబడ్డారు. శ్రీ కాశీ శ్వరశర్మ శాసనసభనుంచి, అఖిలభారత కాంగ్రెసు సంఘంనుంచికూడా తొలగిపోయినట్లు తెలుస్తున్నది.

శ్రీ నందకిశోర్ సింహా అనే మరో ఎన్నికల కమిటీ సభ్యుని మీద క్రమశిక్షణ చర్య తీసుకోబడినట్లు ఆయన స్థానే శ్రీ భాత్రసింగ్ తెరసను నియమించినట్లు తెలుస్తున్నది.

ఉపకారవేతనాలద్వారా సంస్కృతాన్ని ప్రోత్సహించాలి

తిరుపతి సంస్కృతపీఠం ప్రారంభ సమావేశంలో పతంజలిశాస్త్రి సలహా

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, అక్టోబరు 16: కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం ప్రథమ సమావేశము ఈనెల 9, 10 తేదీలలో భారత మాజీ న్యాయమూర్తి శ్రీ ఎం. పతంజలి శాస్త్రి అధ్యక్షతన జరిగింది. డా॥ ఆర్. ఎస్. శర్మ, విద్యాపీఠం డైరెక్టరు (యింకా నియమించలేదు) తప్ప తక్కిన సంస్కృత విద్యాపీఠ సంఘ సభ్యులంతా హాజరయ్యారు.

సమావేశ ప్రారంభానికిముందు అధ్యక్షులు శ్రీ పతంజలిశాస్త్రి సంఘ సభ్యులకు స్వాగతం చెబుతూ, "సంస్కృతంను అభివృద్ధి జరపడంలో మనమంతా శ్రద్ధాసక్తులు గలవాళ్ళం లక్ష్యసాధనకు (సంస్కృతాభివృద్ధికి) మనలోని ప్రతిఒక్కరు తమశక్తిని ధారపోయాలి" అన్నారు.

సంస్కృతి విద్యాపీఠం ఎలా ఏర్పడింది, దాని చరిత్రలను శ్రీ పతంజలిశాస్త్రి వివరించారు: దక్షిణాదివ సంస్కృతి విశ్వవిద్యాలయ స్థాపనను సూచించిన "సంస్కృత సంఘం" నివేదికను పేర్కొంటూ "కాంతియిబ్బంది పుంటున్నందువల్ల సంపూర్ణమైన విశ్వవిద్యాలయస్థాపనకు కేంద్రప్రభుత్వము అంగీకరించలేదు. అందువల్ల సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టంక్రింద తిరుపతిలో కేంద్ర కార్యాలయంతో 'తిరుపతి సంస్కృత విద్యాపీఠం' రిజిస్టరు చేయబడినది." అన్నారు.

శ్రీ పతంజలిశాస్త్రిగారు యింకా యిలా చెప్పారు.

"సంస్కృత విద్యావ్యాప్తికి విద్యాపీఠానికిగల అవకాశాన్ని గూర్చి చర్చించడం ఈ సమావేశం ఉద్దేశము. ఇప్పటి సంస్కృతం పరిస్థితిని యిలాగే కొనసాగనిస్తే, నిజంగా సంస్కృతానికి భవిష్యత్ పోతుంది. సంస్కృతంపట్ల మనకందరికీ ఉత్సాహంవుంది. కాని వట్టిమాటలతో మనంముందుకుపోతాము.

సంస్కృతానికి సంబంధించినంతవరకు హిందీకివలె సంస్కృతానికి ఉద్యోగాన్ని సమకూర్చే అర్హతి కల్పించకపోవడం దురదృష్టము. సంస్కృతం విలువ ప్రధానంగా సాంస్కృతికమైనది. అందువల్ల విద్యార్థులుగాని, వారి తల్లిదండ్రులుగాని సంస్కృతంను అభ్యసించడంపట్ల శ్రద్ధచూపడం లేదు. సంస్కృత విద్యను సజీవంగా వుంచేందుకుగాను మనము విద్యార్థులకు ఉచిత వేతనాలు యిచ్చే పథకంను ప్రారంభించి అమలు జరపాలి.

మాధ్యమిక, హయ్యర్ సెకండరీ పాఠశాలలలో విద్యార్థులను ఒక క్లాసునుండి మరొక క్లాసుకు ప్రమోట్ చేయడానికి సంస్కృతంలో వచ్చిన మార్కులను లెక్కించ వలసరాలేదని మద్రాసులో ఒక ఉత్తర్వు ద్వారా ప్రకటించారు పరిస్థితి యిలా వుంటే విశ్వవిద్యాలయ స్థాయిలో సంస్కృతానికి అవకాశము ఉండదు. సంస్కృత విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించడానికి ఉపకార వేతనాలు యివ్వడం మొదలైన చర్యలు తీసుకోనకపోతే దేశంలో సంస్కృతభాష కాలక్రమేణా పూర్తిగా అంతరిస్తుంది. సంస్కృత విద్యాపీఠం లక్ష్యాన్ని సాధించేందుకు పథ్యులంతా కృషిచేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

సంస్కృత విద్యాపీఠం ప్రతినిధి యిలా చెప్పారు: "సంస్కృతభాషను బోధించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి, సంస్కృత విద్యావ్యాప్తిని ప్రోత్సహించడానికి భారతప్రభుత్వం కోరికపై ఈ విద్యాపీఠం స్థాపించబడింది. సంకేశ్వర విశ్వవిద్యాలయం వారు కేటాయించిన భవనంలో ఈ విద్యాపీఠం ప్రస్తుతము వున్నది. ప్రస్తుత భవనాల నిర్మాణం జరిగేవరకు విశ్వవిద్యాలయం వారు కేటాయించిన భవనాలలోనే విద్యాపీఠం నిర్వహింపబడుతుంది. రు 10 లక్షుల లోపు ఖర్చును భరాయించేందుకు తిరుపతి దేవస్థానంవారు కూడా అంగీకరించారు."

'బట్టతల సుందరుడు'గా బిరుదాన్ని గెల్చిన వ్యక్తి

పారిస్, అక్టోబరు 16:— విక్టర్ ఆడిజార్జ్ అనే వ్యక్తి ముప్పైయేండ్లు క్రితంనుంచీ బట్టతలకలిగి ఉంటూ ఫ్రాన్సుదేశపు బట్టతలగుండరుడయ్యాడు. ఇతన్ని ఎన్నుకొన్న న్యాయమూర్తులందరు స్త్రీలే. "నేషనల్ బ్రదర్‌హుడ్ ఆఫ్ బాల్డ్ మెన్" వారి రెండవ వార్షిక సమావేశంలో పెట్టిన పోటీలో యితనెన్నికయ్యాడు. ఇది పారిస్‌కు దక్షిణంగా ఉండే పోటాంపెస్‌లో జరిగింది. భూతి అద్దాలు వేసుకుని పీఠిక తలల్ని యీ స్త్రీ న్యాయమూర్తులు పరీక్షించారు. 60 యేండ్లు వయస్సులో ఉన్న ఎం. ఆడిజార్ 25 ఏండ్లు సివిల్ సర్వెంటుగా పనిచేసిం తర్వాతి ప్రస్తుతము స్థానిక వార్తాపత్రికలో పని చేస్తున్నాడు. ఎన్నో బాధ్యుగా తాను దువ్వెన ఉపయోగం లేకుండానే గడిపాడని, అతనికి బట్టతల ఉండడం ఎంతో ఇష్టమని అన్నాడాయన.

సంస్కృత విద్యార్థులకు స్టాలర్‌షిప్పులు

శ్రీ పతంజలిశాస్త్రి సూచన

తిరుపతి, అక్టోబరు 10: కేంద్ర సంస్కృత విద్యాపీఠం నిర్వాహకవర్గం తొలిసమావేశం దాని అధ్యక్షులు భారత మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎం. పతంజలిశాస్త్రి అధ్యక్షతన గత రెండు రోజులుగా ఇక్కడజరిగింది. ఈ పీఠంలో సిబ్బంది నియామకం, విద్యార్థుల ప్రవేశ నిబంధనలు వగైరాలను గురించి చర్చించారు.

భారతప్రభుత్వంస్థాపిస్తున్న ఈపీఠం త్వరలోనే ఇక్కడ ఆరంభంకానున్నది. సంస్కృత విద్యాభ్యాసానికి, ఆధ్యాత్మ బోధనలోని చిక్కులు తొలగించడానికి ఈపీఠాన్ని ఉద్దేశించారు. శ్రీ పతంజలిశాస్త్రి తన ప్రారంభోపన్యాసంలో సంస్కృత విద్యాభ్యాసానికి విద్యార్థులను ఆకర్షించడానికి గాను స్కాలర్‌షిప్పుల పథకాన్ని ప్రవేశపెట్టవలసిన అవసరాన్ని వివరించారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధుల సమావేశం

22 వ మహాసభకు సన్నాహాలు

మాస్కో, అక్టోబరు 15: మంగళవారంనాడు ఉదయం క్రెమ్లిన్‌లో ప్రారంభంకానున్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభకు సన్నాహంగా 4500 మంది సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు, దాదాపు 90 మంది విదేశీ సుహృద్భావ ప్రతినిధి బృంద సభ్యులు సమావేశ మౌతున్నారు.

మంగళవారంనాడు మహాసభ ప్రారంభమైన కొద్ది కాలానికే సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ ఉపన్యాసం చేయవలసి ఉంది.

రాధాకృష్ణన్‌కు జర్మనీ శాంతి బహుమతి

ఫ్రాంక్‌ఫర్టు, పశ్చిమజర్మనీ అక్టోబరు 12: అక్టోబరు 22 వ ఇమ్మానుయేల్ కాంట్ హాల్ వర్షిలోగే పుస్తక సమావేశాలలో పశ్చిమజర్మనీ పుస్తక వ్యాపారసంస్థ భారతి పుపాధ్యక్షుడు డా. ఎస్. రాధాకృష్ణన్ కు ఏటా శాంతి బహుమతిని ప్రదానం చేస్తుందని సంస్థ అధికారిఒకరు నేడు విలేకరులకు తెలిపారు.

డా. రాధాకృష్ణన్ అక్టోబర్ 30 వ జర్మనీకివస్తారు. స్టట్‌గర్ట్‌లో వారు పశ్చిమజర్మనీ మాజీ అధ్యక్షుడు థియోడర్ హీస్‌కు అతిథిగా వుంటారు.

ఆంధ్ర మహిళా సభ

నర్సుల హాస్టల్‌కు శంకుస్థాపన

మద్రాస్, అక్టోబరు 16: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ అక్టోబరు 30 వ తేదీ సా॥ 5-30 లకు అడయార్ వంతెన రోడ్‌లోని నర్సింగ్ హోం ఆవరణలో నర్సుల హాస్టల్‌కు శంకుస్థాపన చేస్తారు. పశ్చిమ బెంగాల్ ఎం. లక్ష్మణస్వామి ముదలియార్ అధ్యక్షత వహిస్తారు.

స్వేచ్ఛాసమాజంలో

విమర్శ ప్రాధాన్యం

మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభమైన తరువాత తటస్థ వాషింగ్టన్‌లో ఒక పాలమిత్రునితో మాట్లాడుతుంటే ఈ పరీక్షలు ముందు ప్రారంభించింది అమెరికా అయినట్టయితే ఎట్లా ఉండేది అన్నాడు. మళ్లా తానే ఆ ప్రశ్నకు జవాబు చెప్పుకుంటూ అమెరికాలోనూ, బయట కూడా అందరూ తిట్టిపోసి ఉండేవాళ్లే అన్నాడు.

"ఇతర దేశాలకంటే అమెరికానే ఎక్కువగా విమర్శిస్తా రెందుకో?" అని మళ్లీ ఆ మిత్రుడు ప్రశ్నించుకొన్నాడు.

ఇటువంటి ప్రశ్నే ఒకటి మన్ను ఇండియాలో తరచు అడుగుతుంటారు. అమెరికన్ పత్రికలు, నాయకులు ఇండియాను అంత గట్టిగా విమర్శిస్తా రెందుకు అన్నదే ప్రశ్న. మీకు మా దేశమే కనబడింది? మేము చాలా స్నేహంగా ఉంటున్నామే? మాట్లాడితే నెహ్రూమీద ధ్వజం ఎత్తుతా రెందుకు? ఇవి అనుబంధ ప్రశ్నలు.

అక్కడ అమెరికాలో వేసుకొనే ఆ ప్రశ్నలకు ఇక్కడ ఇండియాలో అడిగే ఈ ప్రశ్నలకు సరైనజవాబు చెప్పటానికి ముందు స్వేచ్ఛా సమాజంలో విమర్శకు ఎటువంటి భూమిక ఉంటుందో తెలుసుకొనటం అవసరం. స్వేచ్ఛా సమాజం బహువిధ అభిప్రాయాలకు అవకాశం యిస్తుంది. అంతేకాదు. వాటిని ప్రోత్సహిస్తుంది. ఆలోచనతో కూడిన అటువంటి ప్రతి అభిప్రాయమూ అభివృద్ధికి ఎంతో కొంత దోహదం చేకూరుస్తుందని స్వేచ్ఛా సమాజం భావిస్తుంది.

ఇది సంజాయిషీ దొరకని సంగతులను మసిబూసి మారేడుకాయ చేయటం కాదని మొదటే స్పష్టం చేయటం మంచిది. ఇటీవల వివరవస్తున్న కొన్ని విమర్శలు అంత ప్రోత్సాహకరంగా కనపించలేదు. అవి సమర్థనీయంగానూ కనపడవు. ఒక పెద్ద దేశాన్ని విమర్శించవలసి వస్తే రెండోదానిని కూడా అట్లానే ఏదో ఒకటి అనాలనే భావం కనబడుతున్నది. నిజి అనేది మధ్యేమార్గంలో ఉండదు. అణ్వాయుధ పరీక్షల విషయంలో, మళ్లీ పరీక్షలు ప్రారంభమైన సమయంలో ఈ పరీక్షల నిషేధానికి అమెరికా గట్టి ప్రయత్నం చేస్తున్నది. వీటి నిషేధానికి శ్రద్ధగా చేసే ప్రయత్నమూ, పరీక్షలు ప్రారంభించటానికి ఒకరు తమకు తాము చేసుకొన్న నిర్ణయమూ ఈ రెండూ ఒకే గాట కట్టవలసినవి కావు.

విమర్శలలో మరొకరకం ధోరణి కూడా కనపడుతున్నది. కొన్నిదేశాలు తమపైన ఎంత విమర్శ జరిగినా వట్టించుకోవు. అది ఎదురుతిరిగి మాట అనవు. తిరిగిరింపులూ చేయవు. అది చేస్తామా, ఇది చేయమా అని అనవు. ఇతరుల ప్రవర్తనను, పద్ధతులను విధానాలను బాగుచేయాలన్న కోరికతో తిడితే ఏమీ అనవి వారిని మాత్రమే విమర్శించుకుంటూ కూర్చొనటం మంచిదికాదు. అయితే ఇది ఎప్పుడో గాని జరగదు. ఇటువంటివి జరగకుండా చూసుకోవటం అవసరం. విమర్శ స్వేచ్ఛా సమాజంలో అభివృద్ధికి సోపానం వంటిది.

స్వేచ్ఛాసమాజంలో విమర్శ చాలా వింతగానూ, విపరీతంగాను కనపడుతుంటుంది. ఇటీవల అమెరికాలో విద్యావిధానంమీద చెలరేగిన విమర్శలను పరిశీలిస్తే యిది స్పష్టంగా కనపడుతుంది. అమెరికాలో మరేదేశం కంటే కూడా ముందునుంచి అందరికీ ఉచిత ప్రాథమిక విద్య ఏర్పాటు ఉన్నది. అమెరికన్ సెకండరీ విద్యా విధానం ప్రపంచంలోకెల్లా అత్యంత శ్రేష్ఠవిద్యం, దూరదృష్టితో కూడుకొన్నది. ఇది చాలా గొప్పగా అభివృద్ధి చెందుతున్నది కూడా. ఉన్నత విద్యాభ్యాసంమీద అందరికీ హక్కు కల్పించింది. మొదట అమెరికన్ కాలేజీలు, యూనివర్శిటీలే. అప్పటి వరకు యూనివర్శిటీ చదువులు పేరొందిన మందో అదృష్టవంతుల సొత్తుగా ఉండేవి. కాని ఆధునిక అమెరికన్ సాహిత్యాన్ని బహుశ్రద్ధగా చదివినవారికి కూడా ఈ సంగతులు తెలియవు. ఈ అంశంమీద వేసువ్రాసిన దీర్ఘ గ్రంథాలు చదివినవారికి కూడా ఈ సంగతులు తెలిసి ఉండవని ఒప్పుకోక తప్పదు. ఎందుకంటే, ఇటీవలి సంవత్సరాలలో మా విద్యావిధానాన్ని అభివృద్ధిపరచుకొనే ప్రయత్నంలో మేము ఉన్నాము. ఈ అభివృద్ధి జరగాలంటే మొదట జరగవలసిన దానిని, ఉన్నదానిలో దోషాలను కుంద బ్రద్దలు కొట్టినట్టు బయట పెట్టుకొనటం అవసరం.

ఇటువంటి విషయాలలో విమర్శ మార్పుకి ఇంజను వంటిది. పిల్లలు లేని వ్యక్తి, చదువులకంటే తాను చెల్లించే పన్నుల గురించే ఎక్కువగా బాధపడే వ్యక్తి అయితే మా విద్యావిధానానికేమి చివ్వంగా ఉంది అనుకుంటాడు. అంటే మార్పువలసిందేమీ లేదని, ఉన్నదున్నట్టు ఉండాల్సిందేనని చెప్పటానికి అది దొంకతిరుగుడు పద్ధతి. చదువులు బాగా ఉండాలని కోరుకొనే పౌరులెవరూ ఇటువంటివారితో అంగీకరించరు. కొత్త స్కూళ్లు కావాలని చెప్పటానికి ముందు ఉన్న స్కూళ్లలో రద్దీ ఎక్కువగా ఉన్నదని చెప్పాలి. టీచర్లకు జీతాలు పెంచటం అవసరమని చెప్పేముందు వారి కిస్తున్న జీతాలు చాలా తక్కువ అని చెప్పాలి. బడి పిల్లలు ఆటస్థలాలు ఇంకా విస్తృతం చేయాలని చెప్పటానికి రోడ్డుమీద శాంతి భద్రతలకు పిల్లలది పెద్దగా ఉందని చెప్పాలి. అమెరికాలో ఉన్న విద్యావిధానాన్ని మెరుగుపరచాలని కోరేవారు సోవియట్ యూనియన్ పేరును ఉపయోగించుకొంటున్నారు. అమెరికాలో కంటే ఈ విషయంలో సోవియట్ యూనియన్‌లో బాగున్నదని వీరు అంటుంటారు. ఉన్న వ్యవస్థను ఎంత గట్టిగా విమర్శిస్తే వారు అమెరికన్ విద్యా విధానానికి అంత మంచి మిత్రులు, శ్రేయోభిలాషులు అని అంటే, విమర్శ ఎంత విచిత్రమైనదో బోధపడుతుంది.

అమెరికాలో మరొక రంగంలో ఇటువంటి తీవ్ర విమర్శలు వినవచ్చుతున్నవి. కొందరు కార్మికులకు, వస్తున్న వరుమానం తక్కువగా ఉన్నదని గుర్తించినందునే కనీస వేతనాల స్థాయిని మేము పెంచుకొంటున్నాము. వృద్ధులకు పింఛనులు సరిపోవటం లేదని గుర్తించినప్పుడే వృద్ధాప్యకాల సౌకర్యాలు పెంచుకొంటాము. పట్టణాలలో రద్దీ ఎక్కువయిందనిగ గర్తించినప్పుడే నూతన నగరాలను నిర్మించుకొంటున్నాము. కనుక ఆ విషయం ముందుగా బాగా ప్రచారం జరగాలి. జీవితం మరీ యాంత్రికం అయిపోతున్నదనే హెచ్చరిక జరిగినప్పుడే కళా, సాంస్కృతిక వ్యాసంగాలను ఎక్కువ చేసుకొన ప్రయత్నిస్తాము. కనుక యీ విషయం ముందు బాగా ప్రచారంలోకి రావాలి. ఈ విషయంలో ఈమధ్య ఇట్లా విపరీత ప్రచారం జరిగింది. పశ్చిమ వర్జీనియాలో, కొండ ప్రాంతంలో ఉండే ఈ ప్రదేశం అంత బాగా కనుపించదు. అమెరికాలోకెల్లా పేద ప్రాంతాలూ ఈ రాష్ట్రంలోనే ఉన్నవి. ఆవిధంగా దీనికి పేరు వచ్చింది. ఈ ప్రాంతపు పనివారి విశ్రమ పరిస్థితులను దృష్టికి తీసుకొచ్చుకున్నందున ఉచితాహారం, ఆర్థిక పునరావాసం వంటి సాంఘిక పరిష్కారాలు ముందుగా చూడటం జరిగింది.

అయితే మార్పును తేగలిగిన విమర్శలన్నీ చెల్లుబాటయిన వనటానికి వీల్లేదు. విమర్శలు చాలభాగం ఒక ఆచారంలాంటి దయింది. కాపిటలిజంలో కార్మికుడు పనిని నానాటికీ అధ్వాన్నం అవుతుందనే పాత మార్క్సు సిద్ధాంతాన్ని నిజమనిపించే పరిస్థితి ఏర్పడిందని చెప్పే కార్మిక సంఘాలు జీతాలు పెరిగేట్లు చేసుకోగలుగుచున్నవి. వ్యాయం కోసం పారాడే వ్యక్తిచేతిలోని పూచికపుల్లకూడ మహాస్త్రంవంటిదేనని ఒక చైనా సామెత చెబుతుంది. ఎదుటివారి బలం ముందు మా సాయుధ సేనల బలం చంద్రుని ముందు దివిటీలాగా ఉందన్న ఆలోచన కల్గినప్పుడే అమెరికా కాంగ్రెసు (పార్లమెంటు) అందుకు కొన్ని విధులు మంజూరు చేస్తుంది. రైతులోకంలో అమెరికన్ వ్యవసాయదారుని పని మహా అధ్వాన్నంగా ఉన్నదన్న భావం కలిగించినప్పుడే వ్యవసాయదారులకు ఉపయోగపడే కొత్త శాసనాలు కాంగ్రెసు ఆమోదం పొందుతాయి. ఇటీవల పంతవత్సరాలలో అమెరికన్ రైతు కొన్ని యిబ్బందులు పడినప్పటికీ ఇప్పుడైనా ప్రపంచంలో అతడే సమృద్ధిగలవాడుగా ఉన్నాడు.

సాంఘిక విమర్శ మార్పుకి ఇంజను వంటిది. ఇది రాజకీయ వివాదానికి గురి అయింది. ఇతర దేశాలలో ఎలానే అమెరికాలో కూడా రాజకీయ వర్గాలు మార్పు విషయంలో ఉన్న అభిప్రాయాలమీద ఆధారపడి ఉన్నవే. ఒకరు తత్వరీత్యానేమి, జడత్వం వల్ల నేమి, స్వప్రయోజనంవల్ల నేమి, ఉన్నదున్నట్టు ఉండాలంటారు. మరొకరు అనుకంపనంవల్లనో, పరిస్థితులవల్లనో అసంతృప్తి చేతనో మార్పు కావాలంటారు. మార్పు అంటే అభివృద్ధి అనే వీరి భావం. ఇందులో మొదటివారికి సామాజిక విమర్శ రుచించదు. గతాన్ని పునరుద్ధరించాలనేటందుకనే వీరి కిది నచ్చుతుంది. మార్పును కోరేవారికి విమర్శ రాజకీయ కార్యసాధనకు ముఖ్య సాధనంగా కనుపిస్తుంది. మొదటివారి దృష్టిలో విమర్శ అకారణమైంది. అవివేకమైంది. అప్రస్తుత మైనదిగా కనపడుతుంది. ఇంకా రెండవ వర్గం వారికి ఇది సత్యసాధనం. ఈ దృక్పథభేదం తక్కువైనదేమీ కాదు.

ఇటీవల జరిగిన అమెరికా ప్రెసిడెంటు ఎన్నిక ప్రచారం ఎక్కువ భాగం సాంఘిక విమర్శలతోనే జరిగింది. మన లోటుపాట్లను బయట పెట్టుకొంటే ప్రపంచం దృష్టిలో అమెరికా సమాజ బలహీనతలను బయట పెట్టుకొన్నట్టవుతుందేమోనని ఈ లోటుపాట్లు బయట పెట్టుకోకుండా ఉండాలా? అదేదో చాలా చిన్న సమస్య లెమ్మనుకొనే వారు చాలమంది ఉన్నారు. నేనట్లా అనుకోను. బహిరంగసమాజ వ్యవస్థ ముఖ్య లక్ష్యాలలో ఇదొకటని నా ఉద్దేశం.

స్వేచ్ఛ సమాజా లన్నిటిలోనూ విమర్శను మార్పుకి సాధనంగా ఉపయోగిస్తున్నారు. ఇండియాలో పత్రికలను, రాజకీయ నాయకులను శ్రద్ధగా గమనిస్తున్నవారెవరూ ఇండియా సామాజిక వ్యవస్థ వెనుకబడి ఉన్నదని అనకూలరు. అభివృద్ధి గురించిన కోరిక, వారిలో స్పష్టంగా కనబడుతుంటుంది. భాషా ప్రాంతాల సమైక్యత గురించి కావచ్చును. ఆర్థికాభివృద్ధి వేగాన్ని గురించి కావచ్చును. పబ్లిక్ రంగం పరిశ్రమల పనిని గురించి కావచ్చును.

ప్రభుత్వ కార్యాలయాల సామర్థ్యాన్ని గురించి కావచ్చును. గృహనిర్మాణాలను గురించి కావచ్చును. విద్యుచ్ఛక్తి అవసరాలను గురించి కావచ్చును. ఇట్లా ఏదో ఒక అంశంమీద ప్రస్తుత పరిస్థితిని విమర్శించటంతో కావలసిన దానిని సూచించడం ప్రారంభ మవుతుంది.

ఇండియా వ్యవసాయాభివృద్ధి మందంగా సాగుతున్నదేమనీ, పబ్లిక్ రంగపు పరిశ్రమలలో లోపాలున్నవేమనీ, జనాభా విధానం సరిగా లేదేమనీ, ఇటువంటి ప్రశ్నలు అమెరికాలో నిత్యం వినిపిస్తుంటవి. అమెరికన్లు ఈ ప్రశ్న లడగటానికి ఆధారం ఈ విషయాలమీద ఇండియన్ పండితులు, పత్రికలవారు చేసే విమర్శలే. పత్రికల్లో విమర్శ చేసేవారంతా దేశాభివృద్ధిని కోరేవారే. అమెరికన్ పత్రికలు అమెరికన్ విద్యా విధానాన్ని విమర్శించినట్టే, ఇక్కడ పత్రికలు తరుచు చేస్తుంటవి.

ఒక్కమాటలో చెప్పాలంటే అన్ని స్వేచ్ఛా సమాజాలలోను విమర్శ మార్పుకి ఇంజను వంటిది. తమ శక్తిని అంచనా వేసుకొనటంలో తప్పులు జరిగేది యిక్కడనే. ఈ సమాజాలు తమ లోపాలను స్పష్టంగా వ్రాసుకొంటవి. వారి మార్పుకి ఇది ముఖ్య మార్గం గనుక అభివృద్ధికి తొలి మెట్టు గనుక వారు ఇట్లా స్పష్టంగా వ్రాసుకొంటారు. తన లోపాలను గురించి చెప్పుకొనని సమాజాన్ని చూసి కొందరు అక్కడనలు లోపాలే లేవు కాబోలు అనుకోవచ్చు. నిజానికి ఉన్న లోపాలను సరిచేసుకోకుండా విడిచిపెట్టటమే ఈ దాచుకోవటం. మన లోటుపాట్లు పత్రికల వారికి చెందుగు వంటివి. మన విజయాలను గురించి తెలుసుకొనే అవకాశం గలవారం కూడా ఇదే అంటున్నాము. ప్రజాస్వామ్యాలు తప్పుగా చేసేది యిదే. ప్రభుత్వాలకు నిర్ణయశక్తి తక్కువ. ప్రజల అభిప్రాయాలు సవరించుకొనటానికి ఇష్టపడరు. కనపడకుండా ఉండాలని, పంక్తికి చివ

రైల్వేశాఖపై విమర్శకు ఉపమంత్రి ఆగ్రహం

కాకినాడ సభనుంచి హఠాత్తుగా శ్రీ రామస్వామి నిష్క్రమణ

కాకినాడ, అక్టోబరు 16: రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి, ఆంధ్రలో రైల్వే చిక్కులను గురించి వచ్చిన విమర్శకులకు ఉద్రేకం తెచ్చుకొని, చికాకుతో పురమందిరంలో జరిగిన సభనుంచి హఠాత్తుగా వెళ్లిపోయారు.

నిన్న సాయంకాలం జరిగిన ఈ సభకు శ్రీ పెద్దా వెంకటనారాయణ అధ్యక్షత వహించి, రైల్లు రాకపోకల సౌకర్యం పరిశీలించి రైల్వే మండలాలచేత నిర్ణయింపజేయలేకపోతే, ఆశాఖమంత్రి పట్టి అసమర్థుడని అనుకోవడానికి అవకాశం కలుగుతుంది అన్నారు. అంతకు ముందే సభలో జరిగిన ప్రసంగాలలో ఉద్రేకాలు పెరిగాయి. రైలు ప్రయాణ సౌకర్యాలు కలిగించడంలో రైల్వే అధికారులు ఆంధ్ర ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారని కూడా అధికారుల మీద శ్రీ వెంకటనారాయణ ఆరోపించారు.

ఈ సభలో ప్రసంగించిన వారందరూ కాకినాడ మీదుగా రైలు మార్గం మళ్లింపును గురించి ప్రస్తావిస్తూ ప్రజల విజ్ఞప్తులను కోర్కెలను రైల్వేశాఖ పెడచెవిని పెడుతూ వచ్చిందని నిందించారు. కొందరు సభికులకు ఉద్రేకం కలిగించేటట్టు ప్రసంగించారు.

కనీసం రైళ్ళరాకపోల వేళలనైనా ఆంధ్ర ప్రజానీకానికి అనువుగా నిర్ణయించక పోవడాన్ని విమర్శించారు. ఎంతగానో విజ్ఞప్తిచేసినా హైదరాబాదులో రాత్రి 11-30 గంటలకు బయలుదేరే హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ రైలు వేళ సవరించ మూర్ఖులేదన్నారు.

మంత్రి శ్రీ రామస్వామి తినను గౌరవించిన సంఘాలు వారిని అభినందిస్తూ ప్రజలు సంకుచిత దృక్పథానికి స్వస్తి చెప్పి, విశాల దృష్టితో ఆలోచించడం నేర్చుకోవాలని, దేశం మొత్తాన్ని దృష్టిలో వుంచుకొని అన్ని అభివృద్ధి ప్రణాళికలు అమలు జరగగలవు కాని, సంకుచిత దృష్టితో ఏర్పాట్లు జరగవన్నారు. పరుగుల రవాణా ఏర్పాట్లలో వర్తకుల సహకారాన్ని మంత్రి అర్థించారు.

కాకినాడమీదుగా రైలుమార్గం మళ్లింపును గురించి ప్రస్తావిస్తూ తన నిస్సహాయతను ప్రకటించారు. రైళ్లి రాకపోకల వారివేళల పునర్విభజనను గురించి ప్రస్తావిస్తూ సెంట్రల్ జోను, తూర్పు జోనుతో సంప్రతించి వేళల నిర్ణయం జరిగిందని, ఇప్పటివేళలకు సుముఖత్వాన్ని వారు ప్రకటించినందున ఇప్పటి ఏర్పాట్లు జరిగినవేకాని, కక్షతో చేసినవేమీ లేదన్నారు.

గత రెండు పంచవర్ష ప్రణాళికలలోని ఆంధ్ర ప్రాంతంలో రైల్వేవారు 17 కోట్లు ఖర్చు చేశారని, ఆంధ్రకు ఏమీ చేయలేదనడం సరికాదని ఉపమంత్రి వాదించారు. కాకినాడ పట్టణం రైల్వేస్టేషను పునర్నిర్మాణానికి ముంజూరు జరిగిందన్నారు.

ముందుగా పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. అప్పారావు, తూర్పుగోదావరి పట్టణ రైల్వే ప్రయాణికుల సంఘం అధ్యక్షులు సన్మానపత్రం సమర్పించారు. కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ పత్రికలకు స్వాగతం చెప్పారు. కాకినాడ వర్తకుల క్షేమకేంద్ర, తూర్పుగోదావరి రైతుమిల్లర్ల సంఘం, వారవర్తకుల సంఘం, భారతీయ జనసంఘం, కాకినాడ క్లీనరీ, ప్రావిజన్ స్టోర్సువర్తకుల సంఘం వగైరాలవారు స్వాగత పత్రాలు, నివేదికలు సమర్పించారు. శ్రీయుతులు బి. వి. ఎస్. పాత్రుడు, తిల్లా ప్రగడ రామచంద్రరావు, పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు, మునిగంటి శ్రీరామమూర్తి, పన్ను చెల్లింపుదార్ల సంఘ అధ్యక్షుడు, దంటు భాస్కరరావు మాజీ-పురపాలక సంఘం అధ్యక్షులు అంకా కొందరు ప్రజల తక్కులను వివరిస్తూ ప్రసంగించారు.

మధ్యాహ్నం శ్రీపైడా చల్లమయ్య మంత్రికి విందు చేశారు. పురప్రముఖులు పెక్కురుండి పాల్గొన్నారు.

మరాట్వాడాలో వరదలు

కాచిగూడా, మన్మాడ్ అముఖ్య రైళ్లకు ఆటంకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 15: మరాట్వాడాప్రాంతములో వరదలవలన కేంద్ర రైల్వే మీటరుగేజి సెక్షనులో కాచిగూడా-మన్మాడ్‌లమధ్య రైళ్ళ రాకపోకలను సర్దుబాటు చేయవలసి వచ్చింది.

నాందేడ్-మగత్ స్టేషన్లమధ్య మన్మాడ్ వైపు కట్ట, అభీనా వంతెనకు చెరోమార్గము తాత్కాలికముగా రైళ్ల నడకకు వీలులేకుండా వున్నట్లు రైల్వేవారి ప్రకటనద్వారా తెలుస్తోంది. అందువలన రైళ్లను ఈ విధముగా నడుపుతున్నారు.

సికింద్రాబాద్-మన్మాడ్ మార్గములో ఎక్స్‌ప్రెస్, పాసింజరు రైళ్లను కాచిగూడా ముద్‌చేవ్ లమధ్య, మన్మాడ్, నాందేడ్ లమధ్య మాత్రము నడుస్తాయి.

నిన్న రాత్రినుండి రైళ్ళదారాసరి నడకకు అవాంతరము కలిగిందని, ఈ ఆటంకము 24 గంటలకుపైగా వుండవచ్చునని తెలుస్తున్నది.

మంజీరానదిలో 13 గురికి అపాయస్థితి

విమానంద్వారా ఆహారవస్త్రాల సప్లయి

హైదరాబాదు, అక్టోబరు 16: మంజీరానదిలోని ఒక దీవిలో వరదకు ఇరుక్కునిపోయిన 13 మందికి ఆహారము వస్త్రాలను అందజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు విమానమును పిలిపించవలసివచ్చింది.

మంజీరా వరదనీరు మామూలు మట్టమునకుపైన 12 అడుగులు పెరిగి మెదక్ జిల్లా తూదుపాయలలోని బోరురు మునిగిపోయి 13 గురు ఇరుక్కునిపోయారు. స్థానిక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ జగపతిరావు జిల్లాపరిషత్ అధ్యక్షునిద్వారా ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొనివచ్చారు. ఈ 13 గురిని రక్షించుటకు చర్యలు తీసుకుంటున్నారు.

వైద్య విద్యార్థులకు విడిగా ఏడాదిపాటు గ్రామాలలో సేవ

ప్రభుత్వాలోచనలోఉన్న శాసనం: కేంద్ర ఆరోగ్యమంత్రి కర్మార్కర్ వెల్లడి

కోయంబత్తూరు, అక్టోబరు 15: వైద్యవిద్యార్థులు పట్టభద్రులైన తర్వాత వారికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోగాని; ప్రత్యేకంగా ఆస్పత్రులలోగాని, ఒక సంవత్సరం పాటు తప్పనిసరిగా, సేవచేస్తూ అనుభవం పొందమని నిర్దేశించే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

ఎర్నాకులంనుంచి వస్తూ చెంగళూరు విమానం ఆరుగంటలు ఆలస్యంవిన కారణంగా ఆయన ఇక్కడ వుండిపోయి నప్పుడు ఆయనను ప్రధాని నెహ్రూ 'వైద్యుల్లకు తప్పనిసరిగా గ్రామసేవ చేయాలి' అని చేసిన సూచనవిషయంలో ప్రశ్న వేయగా శ్రీ కర్మార్కర్ ఇలా అన్నారు.

'అమలులోకి వెడ్దామని అనుకుంటున్న ఈ పథకం ప్రకారం వైద్య విద్యార్థి డిగ్రీ తీసుకున్నప్పుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోగాని, ప్రభుత్వము నడుపుచే ఆస్పత్రులలోగాని శిక్షణ తీసుకోవాల్సి ఉంటుందనీ, తరువాతనే వారిని స్వతంత్రులుగా ప్రాక్టీసుకు అనుమతిఇస్తారనీ, శిక్షణకాలంలో వారికి జీతాలు ఇస్తారనీ, డాక్టర్లు శిక్షణ తర్వాత ప్రభుత్వ సర్వీసులో వుంటే యీ కొలాన్నికూడా సర్వీసు క్రిందనే గణిస్తారనీ ఆయన తెలియజేశారు.

ఇదే సందర్భంలో ప్రభుత్వం ఇప్పుడు వుంటున్న 60 వేల మంది ప్రజలకు ఒక ఆరోగ్య ప్రాంతమనే కేంద్రానికి మారుగా 20 వేలమందికి ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వంతున రానున్న పదిసంవత్సరాలలోగా ప్రభుత్వం సాధించాలనుకుంటున్నదని తెలియజేశారు.

వైద్యుల కొరతవున్న కారణంగా 'సగం సగం డాక్టర్లను' నియమించే పథకం గురించి అడగా "ఈవిషయంలో ప్రజలమనస్సులో కొంతగాభరా ఏర్పడిందనీ, యీ పథకం కూడా వారికి అందోళన యిస్తుందనీ తెలియా యింగుకు మారుగా ప్రభుత్వం ఒక ప్రత్యేక సేవాదళాన్ని శిక్షణనిచ్చి కూడాపాంచవలదనీ వారిని మెడికల్ అసిస్టెంట్లు అని పిలవవచ్చునని తెలియజేశారు. ఈ మెడికల్ అసిస్టెంట్లకు స్వతంత్రంగా ప్రాక్టీసుకు అవకాశాలు ఉండవు గాని కాంపౌండరుకన్నా ఎక్కువగా వైద్యశాస్త్ర పరిచయం కలుగజేస్తారట.

ఇటీవల బొంబాయిలో తయారైన 2 ఔషధపు బుడ్డీలలో యీగలు బయటపడ్డ సంఘటన గురించి పేర్కొంటూ ఆయన యిది చాలా దురదృష్టకరమైన సంఘటన అనీ, యింగుకుకల కారణాలు అనేకం వుండొచ్చునని ఐనా ప్రభుత్వం దీని విషయంలో పూర్తి దర్యాప్తు చేస్తుందనీ చెప్పేగు.

ఆయుర్వేద వైద్య విధానాన్ని అభివృద్ధి చేసేటందుకు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు, ఆయుర్వేదం కాలేజీల అధ్యాపకులను ఏర్పాటు చేయమని సలహా యిచ్చిందన్నారాయన. బనారసు విశ్వవిద్యాలయం వైద్యశాస్త్రంలో ఒక పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభించాలమకుంటున్నదనీ అందులో సగభాగం కోర్సు ఆయుర్వేదంలో వే వుండగలదనీ ఆయన పేర్కొన్నారు.

ప్రశాంత స్థలంలో నెహ్రూ కెనెడీ చర్చలు

న్యూయార్కు, అక్టోబరు 16: భారత ప్రధాని శ్రీ నెహ్రూ వచ్చేనెల అమెరికావచ్చినప్పుడు ఆయనతో ప్రపంచ సమస్యలను ప్రశాంతవాతావరణంలో చర్చించాలని అధ్యక్షుడు కెనెడీ సంకల్పించినట్లు తెలిసింది.

అందుచేత శ్రీ కెనెడీ స్వగ్రామంలోనే వీరి చర్చలు జరుగుతాయనుకొంటున్నారు.

శ్రీశైలనిధికి రాష్ట్రపతి కానుక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16: రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ శ్రీశైల జీర్ణోద్ధరణ నిధికి తమ కానుకగా రు 250 లు పంపించారు. ఈ మొత్తాన్ని శ్రీశైల జీర్ణోద్ధరణ సంఘ ప్రధాన పోషకులు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పేరట పంపించారు.

జిల్లాలవారీగా అభ్యర్థుల పేర్లు

(1 వ పేజీ తరవాయి)

యనంపూర్తి.

ఆదోని (షె. కు.): శ్రీ దాసరి పెగుమాట్లు.

భీమవరం: శ్రీ బాచు వెంకటరామయ్య.

ఉండి: శ్రీ గోకరాజు రంగరాజు.

చింతలపూడి (షె. కు.): శ్రీ రేవులగడ్డ ఏసుపాదం.

లోక్ సభ

ఏలూరు: కుమారి పెనాలే పేజకుమారి.

కృష్ణా జిల్లా

కైకలూరు: శ్రీ కమ్మిలిఅప్పారావు.

గుడివాడ: శ్రీ బొప్పన హనుమంతరావు.

గుడివాడ (షె. కు.): శ్రీ పేముల మూర్తయ్య.

విజయవాడ (దక్షిణం): శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు.

విజయవాడ (ఉత్తరం): శ్రీ మగులూరి చిట్టి.

జగ్గయ్యపేట (షె. జా.): శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు.

నిడుమూరు: శ్రీ పేట బాపయ్య.

నూజివీడు: శ్రీ మేకా రంగయ్య ప్పారావు.

ఉయ్యూరు: శ్రీ కాకాని వెంకటరత్నం.

మల్లేశ్వరం: శ్రీ పిన్నింటి పమిశ్వరరావు.

నిడుమోలు (షె. కు.): శ్రీ కమ్మని సోమేశ్వరరావు.

బందరు: శ్రీ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య (లేక మరొకరు పుండవచ్చు.)

అవనిగడ్డ: శ్రీ జె. ఎస్. ఆర్. ప్రసాద్ (లేక మరొకరు).

లోక్ సభ

గుడివాడ: పరిశీలనలో నున్నది.

విజయవాడ: పరిశీలనలో నున్నది.

బందరు: శ్రీ ఎమ్. వి. కృష్ణారావు (లేక మరొకరు.)

గుంటూరు జిల్లా

మాచినపూడి: శ్రీ అనగాని భగవంతరావు.

రేపల్లె: శ్రీ యాదం చెన్నయ్య.

వేమూరు: శ్రీ కల్లూరు చంద్రమౌళి.

తెనాలి: శ్రీ అలపాటి వెంకటరామయ్య.

పొన్నూరు: శ్రీ ఎన్. వెంకటరావు.

బాపట్ల: శ్రీమతి మంతెన సత్యవతి.

చీరాల: శ్రీ ప్రగడ కోటయ్య.

మంగళగిరి: శ్రీ తిమ్మా రంగారెడ్డి.

గుంటూరు-1: శ్రీ ఎ. ఎస్. చలపతిరావు. *

గుంటూరు-2: శ్రీ జేబ్రోలు హనుమయ్య.

ఫిరంగిపురం: శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి.

గురజాల: శ్రీ కొత్తా వెంకటేశ్వర్లు.

వినుకొండ: శ్రీమతి బి. జయప్రద.

నరసారావుపేట: శ్రీ సి. హెచ్. రామయ్యచౌదరి.

ఒంగోలు: శ్రీ కొండా వారపరెడ్డి.

పెదకాకాని: శ్రీ గుంటుపల్లి సూర్యనారాయణ.

అద్దంకి: బాచిన అప్పారావు.

దుగ్గిరాల: శ్రీ లంకిరెడ్డి లక్ష్మారెడ్డి. *

పెదకూరపాడు: శ్రీ కొత్తి రఘురామయ్య. *

సంతనూతలపాడు (షె. కు.): శ్రీమతి చేముల నాగరత్నమ్మ. *

లోక్ సభ

గుంటూరు, ఒంగోలు, తెనాలి: పరిశీలనలో నున్నవి.

నెల్లూరు జిల్లా

నెల్లూరు: శ్రీ పి. సుబ్బయ్య.

రాపూరు: శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి.

వెంకటగిరి (షె. కు.): శ్రీ అల్లం కృష్ణయ్య.

కావలి (షె. కు.): శ్రీ వై. పెంచలయ్య.

కోవూరు: శ్రీ ఆర్. దశరథ రామిరెడ్డి.

బుచ్చిరెడ్డిపాలెం (షె. కు.): శ్రీ ఎమ్. నానాదాస్.

ఆత్మకూరు: శ్రీ ఎ. సంజీవరెడ్డి.

నందిపాడు: శ్రీ కె. రామయ్యచౌదరి.

దర్శి: శ్రీ కె. నారాయణస్వామి.

పొదిలి: శ్రీ డి. వి. రమణారెడ్డి.

గూడూరు (షె. కు.): శ్రీ పి. ఆదిశేషయ్య.

కనిగిరి: శ్రీ లక్ష్మీరెడ్డి.

కొండపి: శ్రీ సి. హెచ్. గోశయ్య నాయుడు.

ఉదయగిరి: శ్రీ పి. వెంకటరెడ్డి.*

సూళ్ళూరుపేట: శ్రీ పి. సిద్దయ్య నాయుడు.*

సర్వేపల్లి: శ్రీ వి. కోదండరామరెడ్డి.*

లోక్ సభ

కావలి: శ్రీ బి. గోపాలరెడ్డి.

నెల్లూరు (షె. కు.): శ్రీ బి. అంజనప్ప.

చిత్తూరు జిల్లా

కాళహస్తి: శ్రీ ఎ. బలరామరెడ్డి.

ఎర్రావేడు (షె. కు.): శ్రీ పి. సింగారయ్య.

పడమాల్పేట: శ్రీ పి. నారాయణరెడ్డి.

సత్యవేడు (షె. కు.) శ్రీ టి. బలరామ కృష్ణయ్య.

పేరంజేరి: శ్రీ ఎన్. పి. చంగల్రాయనాయుడు.

చిత్తూరు: శ్రీ పి. చిన్నమ్మరెడ్డి.

కుప్పం: శ్రీ బి. ఎమ్. రామస్వామి నాయుడు.

మదనపల్లి: శ్రీ ఆర్. నరసింహారెడ్డి.

తంబళ్ళపల్లి: శ్రీ టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డి.

పీలేరు: శ్రీ సయిపుల్లాబేగ్.

కావలపల్లి: అభ్యర్థిని నిర్ణయించే అధికారం ప్రదేశ్ అధ్యక్షునిది.

పుంగనూరు: (పరిశీలకుడు వెళ్ళి మళ్ళీ నివేదికనివ్వాలి.) *

నగరి: శ్రీ పి. గోపాలరెడ్డి.*

పలమనేరు (షె. కు.): శ్రీ కె. అంజనప్ప.*

లోక్ సభ

చిత్తూరు: శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్.

తిరుపతి (షె. కు.): సి. దాసు.*

అనంతపురం జిల్లా

నల్లమాడ: శ్రీ కె. వి. వేమారెడ్డి.

కదిరి (షె. జా.): శ్రీ గోపాలనాయక్.

ఉరవకొండ: శ్రీ సందానారాయణప్ప.

అనంతపురం: శ్రీ పి. అశ్వోనిరెడ్డి.

హిందూపురం: శ్రీ కల్లూరు సుబ్బారావు.

మడకశిర (షె. కు.): శ్రీమతి వి. రుక్మిణీదేవి.

పెనుగొండ: శ్రీ ఎ. చిదంబరరెడ్డి.

గుత్తి: శ్రీ ఆర్. సుల్తాన్.*

గోరంట్ల: శ్రీ బి. వి. బయ్యప్పరెడ్డి*

ధర్మవరం: శ్రీ పి. వి. చౌదరి*

తాడిపత్రి: శ్రీ టి. రామచంద్రారెడ్డి.*

పుట్టూరు: శ్రీ చల్లా సుబ్బారాయుడు*

కళ్యాణదుర్గం (షె. కు.): శ్రీ వి. హనుమప్ప*

రాయదుర్గం: శ్రీ ఎల్. చిన్నపరెడ్డి*

లోక్ సభ

హిందూపురం: శ్రీ కె. వి. రామకృష్ణారెడ్డి.

అనంతపురం: పరిశీలనలో నున్నది.

కడప జిల్లా

రాయచోటి: శ్రీ వై. ఆదినారాయణరెడ్డి.

కడప: శ్రీ హజిమహమ్మద్ రహమతుల్లా సాహెబ్.

ప్రొద్దుటూరు: శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి.

జమ్మలమడుగు: శ్రీ పి. నరసింహారెడ్డి.

పులివెందుల: శ్రీ పి. వాసిరెడ్డి.

రాజంపేట: శ్రీ పి. పార్థసారథి.

కోడూరు (షె. కు.): శ్రీ పాలవెంకట సుబ్బయ్య.

లక్కిరెడ్డిపల్లి: శ్రీ ఎన్. రాజగోపాలరెడ్డి.*

బద్వేలు: శ్రీ బి. రత్నసభాపతి*

మైదుకూరు: శ్రీ బి. రామిరెడ్డి*

కమలాపురం: శ్రీ బి. వెంకటరెడ్డి*

లోక్ సభ

రాజంపేట: శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డి.

కడప: శ్రీ వి. రామిరెడ్డి.

కర్నూలు జిల్లా

ఎమ్మిగనూరు: శ్రీ కె. విజయభాస్కరరెడ్డి.

కోడుమూరు (షె. కు.) శ్రీ డి. సంజీవయ్య.

నందికొట్కూరు: శ్రీ చల్లా రామభూపాలరెడ్డి.

ఆలూరు: శ్రీ ఎమ్. లక్ష్మీకాంతరెడ్డి.

కోయిలకుంట్ల: శ్రీ బి. వి. సుబ్బారెడ్డి.

ఎర్రగొండిపాలెం: శ్రీ జానకి రామిరెడ్డి.

గిద్దలూరు: శ్రీ పిడితల రంగారెడ్డి.

కర్నూలు: శ్రీ జె. ఈశ్వరయ్య లేక శ్రీమతి అల్లూఖ్.

నంద్యాల: శ్రీ మల్లు సుబ్బారెడ్డి లేక శ్రీ జి. సి. సుబ్బయ్య లేక శ్రీ పి. అంకినీరెడ్డి.

మార్కాపురం: శ్రీమతి ఇందిరమ్మ లేక కె. ఓబులరెడ్డి.

కోసిగి: శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు (*)

ద్రోణాచలం: శ్రీ కె. వెంకటపెట్టి (*)

యడుమూరు: శ్రీ గుండం వెంకటరెడ్డి (*)

ఆదోని: శ్రీ కె. పి. తిమ్మారెడ్డి (*)

ఆళ్ళగడ్డ (షె. కు.): శ్రీ నీలిజయరాజు (*)

లోక్ సభ

ఆదోని: శ్రీ ఇ. అయ్యపురెడ్డి (*)

కర్నూలు: శ్రీ పి. వెంకటసుబ్బయ్య.

మార్కాపురం: పరిశీలనలో నున్నది.

ఖమ్మం జిల్లా

మధిర: శ్రీ డి. వెంకయ్య.

ఎల్లెందు: శ్రీ బి. సత్యనారాయణరావు.

భద్రాచలం: శ్రీ సి. హెచ్. వెంకటాద్రి లేక శ్రీమతి పి. వాణీ రమణారావు.

బూర్గంపాడు (షె. జా.): శ్రీ పి. రామచంద్రయ్య.

వెమ్నూరు: శ్రీ జె. వెంగళరావు.

పాల్వంచ: శ్రీ కె. వెంకటరామారావు.

ఖమ్మం: శ్రీ జి. కేశవరావు (*)

పాలేరు (షె. కు.): శ్రీ కె. శాంతయ్య.

వరంగల్లు జిల్లా

వరంగల్లు: శ్రీ ఎ. బుచ్చయ్య (*)

ధర్మసాగరం: శ్రీ టి. హయగ్రీవాచారి.

ఘన్పూరు: శ్రీ బి. కేశవరెడ్డి.

పర్వతగిరి: శ్రీ ఇ. వెంకట్రామనరసయ్య.

డోర్నకల్లు: శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.

చిల్లంచెర్ల: శ్రీ గండి మల్లిఖార్జునరావు.

నర్సంపేట: శ్రీ కె. సుదర్శనరెడ్డి.*

పరకాల (షె. కు.): శ్రీ మండా సాయిలు.*

హనుమకొండ: శ్రీ కె. కనకరత్నమ్మ.*

జనగామ (షె. కు.): శ్రీ గోకా రామలింగం.

చెన్నూరు: శ్రీ ఎమ్. వెంకటరాములు

చేర్యాల: శ్రీ మహమ్మద్ కమాలుద్దీన్ అహ్మద్.

లోక్ సభ

వరంగల్లు: పరిశీలనలో నున్నది.

మహబూబాబాద్: శ్రీ వి. మధుసూధనరావు.

మెదక్ జిల్లా

సిద్దిపేట: శ్రీ పి. వి. రాజేశ్వరరావు.

రామాయంపేట: శ్రీ పి. నరసింహారెడ్డి.

సంగారెడ్డి: శ్రీ పి. రామచంద్రారెడ్డి

లేక శ్రీ జె. రామిరెడ్డి.

నర్సాపూర్: శ్రీ సి. జగన్నాథరావు.

నారాయణఖేడ్: శ్రీ అప్పారావు పీక్కుల్.

జహీరాబాదు: శ్రీ ఎమ్. బాగారెడ్డి

సదాశివపేట: శ్రీ కె. అంతయ్య.*

గజ్వేలు (షె. కు.): శ్రీ సి. రామచందర్.*

మెదక్: శ్రీ ఎమ్. కొండలరెడ్డి.

లోక్ సభ

మెదక్: శ్రీ పి. హనుమంతరావు.

మహబూబ్ నగర్ జిల్లా

కొల్లాపూరు: శ్రీ కె. రంగదాసు.

ఆలంపూరు: శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ.*

కొడంగల్: శ్రీ కె. అచ్యుతరెడ్డి.

మహబూబ్‌నగర్: శ్రీ మహమ్మద్ ఇబ్రహీమ్ అలీ.

కల్వకుర్తి: శ్రీమతి శాంతాబాయి.

అచ్చంపేట (షె. కు.): శ్రీ కె. నాగన్న.

మక్తాల: శ్రీ రామచంద్రరావు కళ్యాణి.

జడచర్ల: శ్రీ కె. జనార్దనరెడ్డి.

వనపర్తి: శ్రీమతి జె. కుముదినిదేవి.*

ఆత్మకూరు: శ్రీమతి కె. జయలక్ష్మి దేవమ్మ.*

షాద్‌నగర్: శ్రీ ఎమ్. దామోదర రెడ్డి.*

మదనాపురం (షె. కు.): శ్రీ పి. రామచంద్రరావు. *

నాగర్‌కర్నూలు: పరిశీలకుడు వెళ్ళి తిరిగి నివేదిక పంపాలి.

లోక్ సభ

గద్వాల: శ్రీ జె. రామేశ్వరరావు.

మహబూబ్‌నగర్ (షె. కు.): శ్రీ జి. వెంకటస్వామి. *

హైదరాబాదుజిల్లా

జూబిలీహిల్స్: శ్రీమతి రోడామిస్త్రీ.

హైదరాబాదు తూర్పు (షె. కు.): శ్రీమతి సుమిత్రాదేవి.

ఇబ్రహీంపట్నం: డా॥ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య.

మేడ్చల్: శ్రీ కె. వి. రంగారెడ్డి.

చెవెళ్ళ (షె. కు.): శ్రీ వి. రామారావు.

పరిగి: శ్రీ కె. జగన్నాథరెడ్డి.

తాండూరు: శ్రీ ఎమ్. చెన్నారెడ్డి.

వికారాబాదు (షె. కు.): శ్రీ అరిగె రామస్వామి.

లోక్ సభ

వికారాబాదు: శ్రీమతి పంగం లక్ష్మీబాయి.

నిజామాబాదుజిల్లా

కామారెడ్డి: శ్రీ గోపాలరావు లేక వెంకట్రామరెడ్డి. *

ఎల్లారెడ్డి (షె. కు.): శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి. *

బన్సువాడ: శ్రీ బి. శ్రీనివాసరెడ్డి.

జుక్కల్: శ్రీ మాధవరావు దేశపాండే.

బోధన్: శ్రీ కె. వి. రెడ్డి.

బాలకొండ: శ్రీ పి. లింగారెడ్డి.

నిజామాబాదు: శ్రీ ఎమ్. ఎ. రషీద్. *

ఆర్మూరు: శ్రీమతి జి. అరుంధతీదేవి. *

లోక్ సభ

నిజామాబాదు: శ్రీ రంగారెడ్డి.

కరీంనగర్ జిల్లా

మంతెని: శ్రీ పి. వి. నరసింహారావు.

సుల్తానాబాదు: శ్రీ పి. రామచంద్రరావు.

కరీంనగర్: శ్రీ కె. చొక్కారావు.

పెద్దపల్లి (షె. కు.): శ్రీ బుట్టి రాజారాం.

సిరిసిల్ల: శ్రీ జె. నరసింగరావు.

హుజూరాబాదు (షె. కు.): శ్రీ జి. రాములు.

చేర్యాల: శ్రీ బి. జానకిరామ్.*

కమలాపూర్: శ్రీ ఎమ్. శేషరెడ్డి.*

జగిత్యాల: శ్రీ కె. లక్ష్మీనరసింహారావు.*

లోక్ సభ

పెద్దపల్లి (షె. కు.): శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ.

కరీంనగర్: శ్రీ కె. రమాపతిరావు.*

అదిలాబాదు జిల్లా

నిర్మల్: శ్రీ పి. నర్సారెడ్డి.

లక్సెట్టిపేట: శ్రీ జె. వి. నరసింగరావు.

ఆసిఫాబాదు (షె. జా.) శ్రీ కె. భీమారావు.

సిర్పూరు: పరిశీలనలో నున్నది.

చెన్నూరు (షె. కు.): శ్రీ కె. రాజమల్లు.

మంథెలు: శ్రీ గోపిడి గంగారెడ్డి.*

బోథు: శ్రీ జి. నారాయణరెడ్డి.*

లోక్ సభ

అదిలాబాదు: శ్రీ సి. మాధవరెడ్డి.*

నల్గొండ జిల్లా

చిన్నకొండూరు: శ్రీ కొండా లక్ష్మణ్.

నగరం: శ్రీ వై. రామనరసయ్య.

నూర్యాపేట (షె. కు.): శ్రీ ఎడ్ల గోపయ్య.

పెద్దవూర: శ్రీ జి. నారాయణరెడ్డి.

దేవరకొండ (షె. కు.): శ్రీ పి. రాజారత్నం.

భువనగిరి: శ్రీ టి. లక్ష్మారెడ్డి.

ఆలేరు: శ్రీమతి యోజనగంధి.*

రామన్నపేట: శ్రీ వి. పురుషోత్తమరెడ్డి.

నల్గొండ: శ్రీ సి. హెచ్. శంకరరావు.

మిర్యాలగూడా: శ్రీ కృష్ణారెడ్డి.

నకిరేకల్: శ్రీ సి. హెచ్. గోపాలరెడ్డి.

హుజూర్‌నగర్: శ్రీ ఎ. వాసుదేవరావు.

లోక్ సభ

నల్గొండ: శ్రీ కె. వెంకటరామారావు.

మిర్యాలగూడా: శ్రీ వి. కాశీరాం.

హైదరాబాదు సికిందరాబాదు

సుల్తాన్ బజారు: శ్రీ వి. కె. నాయక్.

బీరంబజారు: పండిట్ నరేంద్రజీ.

హైదరాబాదు: శ్రీ గోపాలరావు ఎక్బోటే.

మలకపేట: శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్.

యాకత్‌పురా: శ్రీ షా బుద్దీన్ అహమ్మద్ ఖాన్.

పత్తర్‌ఘట్: శ్రీమతి మరూమా లేకం.

బషీరాబాదు: శ్రీ నరసింగప్రసాద్ జయస్వాల్.*

సికింద్రాబాద్ కంటోన్‌మెంట్: శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం లేక శ్రీ అన్నం విశ్వనాథరావు.

సికిందరాబాదువరం: శ్రీ కె. ఎస్. నారాయణ.*

లోక్ సభ

సికిందరాబాదు: శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్.

హైదరాబాదు: పరిశీలనలోనున్నది.

2061 వ సంవత్సరంలో చెల్లింపబడే డాలరు

న్యూయార్కు, అక్టోబరు 16: (సఫెన్) ఎడ్వర్డ్ మర్రో నెడ్‌టాయ్ పెట్టబడి డాలరు 500,000 డాలర్లనుతో మ్మిదిసంస్థలకు పిట్టిలో ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయం, బోస్టన్ సింఫొనీ ఆర్కెస్ట్రా, వాషింగ్టన్‌లోని నేషనల్ గాలరీ ఆఫ్ ఆర్ట్ ఉన్నాయి. వాని యిచ్చారు. కాని యీ డబ్బు 2061 వ సంవత్సరందాకా యివ్వబడదు. ఈ డబ్బు వచ్చే 100 ఏండ్ల కాలంలో వినియోగించబడాలి. యీ కాలంలో యిది 500 రెట్లు జాస్తి అవుతుంది అని యీ సంస్థలకు డబ్బు ఇచ్చినవ్యక్తి అభిప్రాయం.

కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టుల మద్దతు

కేరళనాయకుని సూచన: తమ రాష్ట్రంలో మతపక్షాలను గెల్వనీయమని స్పష్టీకరణ

త్రివేండ్రం, అక్టోబరు 16: మతతత్వ పక్షాలయిన ముస్లిమ్‌లీగ్, జనసంఘం పార్టీలను వచ్చే సాధారణ ఎన్నికలలో ఓడించడానికి కమ్యూనిస్టుపార్టీ తన శక్తి వంచనలేకుండా కృషిచేస్తుందనీ, దీనికోసం కాంగ్రెసును బలపరచడానికయినా తమపార్టీ వెనుదీయదని కేరళ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

నిరోజనవర్గాలలో ముక్కోణపు పోటీలవలన మత తత్వపక్షాలకు విజయావకాశాలు కనిపిస్తే, కాంగ్రెసును బలపరుస్తూ తమపార్టీ పోటీనుంచి విరమించడానికి కూడా వెనుకంజవేయదని శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు. బలపరచడమంటే కాంగ్రెసుతో పొత్తు కలుపుకోవడమాత్రం కాదని, కేరళ నుంచి పార్లమెంటుకు ఒక్క ముస్లిమ్ లీగ్ అభ్యర్థి కాని, జనసంఘ అభ్యర్థి కాని ఎన్నికకుండా చూడటమే తమపార్టీ లక్

ఇటీవల ఢిల్లీలో జరిగిన హిందూ పరిషత్తు సందర్భంలో హిందూమహాసభ అధ్యక్షునితో ముచ్చటిస్తున్న భారత మాజీ సేనాని కరియప్ప.

AUTOMOBILE ENGINEERING FOR S.S.L.C'S

డిప్లొమా కోర్సు కాలపరిమితి రెండు యేండ్లు, సర్టిఫికేట్ కోర్సు ఒక ఏడాది. డిప్లొమా కోర్సుకు కనీస విద్యార్హత ఎస్.ఎస్.ఎల్.సి. ఉత్తీర్ణత. సర్టిఫికేట్ కోర్సుకు ఎస్.ఎస్.ఎల్.సి. (ప్యాస్ లేక ఫెయిల్)ముంచితితంగల దక్కనిని ఉద్యోగాలు. ప్రాస్పెక్టస్‌కు, దరఖాస్తుకు 85 నయా పై ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, 97, స్వామి నాయకన్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2కు వ్రాయవలెను.

సి. జి. బిందు మాధవరావు, బి.ఎస్.సి., బి.ఇ,ఎ.ఎం.ఐ.ఇ.(ఇండియా)ప్రిన్సిపాల్

ఒక పెప్సుకు అప్పుడు, అందరు కడుపుకు అప్పుడు అరిచే అరుపులు అప్పుడుండవు. అది కొన్నాళ్ళాగి, గాలిమాట్లు, రొమ్ము మరియు తేన్పులు, దగ్గు లేక అజీర్ణం కలిగించే బ్రతికుడు దంతము. పెప్సు కడుపుకుపుడు, త్రేపు మీరాలను. కలిగించును.

పెప్సు-మీకో పొరుగున ఉపయోగ కేంద్రం. పెద్దలందరికీ ఇష్టపడేటట్లు. రొమ్ము వడిశెలులు, గొంతు నొప్పి, వడిశెలు, అరిత కడుపు జలుబులు, దగ్గులను త్వరితగతిన మీరాలను మందుల వ్యాపారులందరికర్ల అమ్మబడుతున్నవి

పి. ఇ. పుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

PPY-54 TBL

పోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ, 86, సైనప్పనాయక వీధి, మద్రాసు-8.

జ్ఞాపకం పెట్టుకోండి



మాజ్డ

దీపాలు

దీర్ఘకాలం కాంతివంతంగా

ఉంటాయి

AEI

అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్

హెడ్డాఫీసు :

క్రాస్ రోడ్స్. 6, సివన్ రో, బంగర్లా.

బ్రాంచీలు : బొంబాయి, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, నాగపూరు.

AIC-171A TB

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor : S Sambhu Prasad, Phone : Madras 22244 & 21747 Hyderabad : 5703.

రాష్ట్రవార్తలు

ఫోర్డుసంస్థ సహకారంతో పారిశ్రామిక శిక్షణ కేంద్రం

హైదరాబాదులో ఏర్పాటు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 12: ఫోర్డు సంస్థ సహాయంతో కేంద్ర ప్రభుత్వం హైదరాబాదులో ఒక కేంద్ర పారిశ్రామిక విస్తరణ శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పబోతున్నది. ఇందులో అధికారులకు శిక్షణ యివ్వబడుతుంది. శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పుటకు పలు నివ భవనాలను ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

అంతేగాక, నెల్లూరు, ఆమదాలవలస, మచిలీపట్నం, ఖమ్మం, జనగాను ప్రాంతాలు, హైదరాబాదు, నూర్యాపేట (నల్గొండజిల్లా) మొదలయిన పట్టణాలలో ఎనిమిది సహాయక ప్రయివేటు పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

రాష్ట్రంలోని చిన్న తరహా పారిశ్రామిక సంస్థలకు తిరుగుమరి లైసెన్సులు, ముడి పదార్థాలు, ఋణాలు, యంత్రాలు మొదలయిన సౌకర్యాలను సమకూర్చుటకు వాటిని పారిశ్రామిక వాణిజ్య శాఖాధికారిచేత రిజిస్టర్ చేయించుటకు చర్యలు తీసుకొనబడుతున్నాయి.

గిద్దలూరులో కాంగ్రెసు కార్యకర్తలకు శిక్షణ

నిరవధికముగా వాయిదా

హైదరాబాద్, అక్టోబరు 14: గిద్దలూరులో అక్టోబరు 15 నుండి ప్రారంభము కావలసిన కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరమును నిరవధికముగా వాయిదా వేసినట్లు కర్నూలుజిల్లా కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ నిజర్లి వెంకట సుబ్బయ్య నేడు ప్రకటించారు. శిక్షణ శిబిరము ఎప్పుడు ప్రారంభ మయ్యేది త్వరలో నిర్ణయించి త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు.

'ద్వారాలులేని ఇల్లు'

ధూత్‌పేట ప్రాంతంలో సారా తయారుచేసే గృహం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18:— నగరపోలీసులు నిన్న ధూత్‌పేట ప్రాంతంపై దాడిజరిపినప్పుడు ఏవైపునా ద్వారాలులేక ప్రవేశింపవీలుకాని ఒకఇంటిని చూచి ఆశ్చర్య చకితులయినారు. గోడను బద్దలుకొట్టి లోపలకు ప్రవేశించారు. ఒకచోట చూడగా భూగర్భంలో పాతియున్న పారాసీసా కనిపించింది. ఇంటిపైకప్పు మీద మనిషియాకారంతో కన్పించాడు. ఈ ఇంటిలో సారా డంకతనంగా తయారుచేసి, పైద్వారంగుండా తీసుకునివెళ్ళి అమ్ముతున్నారని పోలీసులు కనిపెట్టారు.

15 వేలగాలన్ల బెల్లపుతేట, 60 గాలన్ల సారా, రిక్షాలో తీసుకునివెడుతున్న మరొక 15 గాలన్ల సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అసిస్టెంటు పోలీసుకమిషనర్ శ్రీ రుద్రరాజు, ఇన్‌స్పెక్టర్ శ్రీ పద్మారావు, సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ రామచంద్రరావు, ఈ దాడిలో పాల్గొన్నారు.

వాడరేవుకు హార్బరు

రాష్ట్రప్రభుత్వం కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేంద్రప్రభుత్వము వారి సహకారముతో గుంటూరు జిల్లాలోని వాడరేవును హార్బరుగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని సుదీర్ఘమైన తీరాన్ని చిన్న కేవుల అభివృద్ధికి చాలా అనువుగా వుంటుంది. అందువలన ప్రభుత్వము, ప్రజల ఓడరేవుల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలని అనుకుంటున్నారు.

వాడరేవును ప్రభుత్వము 1959 లో ఓడలు ఆగి సరుకు ఎక్కించుకొనుటకు వీలైన చిన్న రేవుగా ప్రకటించి వున్నారు. చీరాలలోని వాడరేవు అభివృద్ధిసంఘం రేవును నిర్మించాలని సూచించారు. కొంతకాలము క్రిందట జరిగిన ప్రవాహ పరిశీలనద్వారా రేవు దగ్గర ఓడలు ఆగి సరుకును ఎక్కించుకొనుటకు ఎల్లాంటి చిక్కులు లేవని తేలింది.

దానిమీద కేంద్రప్రభుత్వము రేవు దగ్గర అలల ఎత్తుగూర్చి, ప్రవాహము, కల్లోలితప్రాంతము ఇవన్నీ గూర్చి వివరాలు అడిగారు. వీనిని పరిశీలించి ఏ రూపములో రేవును నిర్మించాలో తెలుస్తారు. వాడరేవు అభివృద్ధివలన గుంటూరు, రాయలసీమ జిల్లాల వ్యాపారమునకు ప్రోత్సాహకరము కలుగుతుంది.

కవి సమ్మేళనం

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు, 18: గత సోమవారం నాడు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ఏర్పాటయిన కవితా 'గోష్ఠి' అధ్యక్షతన సహస్రావధాని సాహిత్య అకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు సాహిత్యపు పోకడలను అంకించుటలో కవి సమ్మేళనాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రముఖ తెలంగాణా కవి శ్రీ చెల్లంకొండ చంద్రమౌళి గోష్ఠిని ప్రారంభిస్తూ సమాజ వ్యవస్థను సక్రమంగా తీర్చిదిద్దగలవారు కవి ఒక్కడే నని చెప్పారు.

కవితాగోష్ఠిలో పాల్గొన్నవారిలో శ్రీయుతులు దాశరథి, ఎస్. వెంకటేశ్వరావు, ఇ. చెన్న కేశవులు, టి. వి. భద్రిరాజు, పోతుకూచి సాంబశివరావు, షేక్ మహబూబ్ సయ్యద్ బాషా గారలు పున్నారు.

కార్యదర్శి శ్రీ సాంబశివరావు సభికులకు కవులకు స్వాగతం చెప్పారు.

గుణదలవద రైల్వే టిక్కట్టుకలక్టరు మృతి

విజయవాడ, అక్టోబరు 18: కాకినాడ—విజయవాడ ప్యాసింజరులోని ట్రావెలింగ్ టిక్కట్టుకలక్టరు శ్రీ డి. ఎస్. ప్రకాశరావు నిన్న పాయకాలం గుణదల లో గూడ్సురైలుకిందపడి, వెంటనే మరణించాడు. అధికారులు చెబుతున్నదానినిబట్టి ఈ ప్రమాదం వివరాలు ఇవి :— గుణదలలో ప్యాసింజరుబండి ఆగగానే ప్రకాశరావు బండి నుంచిదిగి, ప్రక్కకు వెళ్ళదలుస్తూ, గూడ్సురైలు కదలికను చూడలేదు. ప్రమాదవశాత్తు దానికిందపడి మరణించాడు. చీరాలనుంచి ఇతని తల్లిదండ్రులువచ్చి, శవాన్ని తీసుకువెళ్ళారు.

ఆంధ్ర విద్యార్థి సైనికదళాలు

తిరుపతి విశ్వవిద్యాలయంలో నౌకాదళవిభాగం ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, అక్టోబరు 11: తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల సైనికవిద్యార్థి దళంలో నౌకావిభాగం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతించింది. భారత నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ కటారి అక్టోబరు 16 న తిరుపతిలో దీనికి ప్రారంభోత్సవం చేస్తారు.

జూనియర్ విద్యార్థి సైనికదళాల వార్షిక శిబిరం ఇక్కడ రేపటినుంచి వి. ఎన్. ఎస్. సర్కారీలో ఆరంభిస్తుంది. విశాఖపట్టణం, హైదరాబాదు, కాకినాడ, చీరాల, బరంపురం దళాలు పాల్గొంటాయి. లెఫ్టినెంట్ కమాండర్ ఆశీర్వాదం ఈ శిబిర నిర్వాహకులుగా వున్నారు. 14-16 సంవత్సరాల వయస్సు విద్యార్థులు మొత్తం 1100 మంది ఈ శిబిరానికి హాజరౌతారు.

వచ్చే ఆదివారంనుంచి విద్యార్థి సైనిక రైఫిల్ దళాల శిబిరం ఆరంభమై 26 వ తేదీలో ముగుస్తుంది. శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర విశ్వవిద్యాలయాలలోని ఈ దళాలు ప్రభుత్వంగా ఈ శిబిరంలో పాల్గొంటున్నాయి. మేజరి బి. ఎస్. రావు దీని నిర్వాహకులుగా వున్నారు.

ఆయుర్వేద విద్యార్థులకు ఆరోగ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 14: శుద్ధ ఆయుర్వేద విద్యార్థుల రాయబార మొకటి శాసనసభ్యులు శ్రీయుతులు అరికాటమయ్య, శ్రీ వి. కూర్మయ్యగార్ల నాయకత్వమున ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి.వి.జి. రాజును కలుసుకొని కళాశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు అనుబంధించాలని కోరారు.

1960 లో ప్రారంభమైన ఈ ఆయుర్వేదశిక్షణశిక్షణలో ప్రస్తుతము 100 మంది విద్యార్థులు వున్నారు. అవసరమైన చర్య తీసుకుంటామని రాయబారులకు మంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

పట్టణ, పల్లెప్రాంతాలఅభివృద్ధికి సమూనా బిల్లు ముసాయిదా

రాష్ట్రమంత్రుల మహాసభ ఆమోదం: ప్రతిరాష్ట్రంలోను ఒక ప్రయోగపథకంఅమలు

త్రివేండ్రం అక్టోబరు 14: పట్టణ, పల్లె ప్రాంతాల పరిశీలక సంఘం తయారుచేసిన సమూనా శాసన ముసాయిదాను రాష్ట్ర పట్టణ పల్లె, ప్రాంతాల అభివృద్ధిశాఖ మంత్రుల మహాసభ నేడు ఆమోదించింది.

ప్రణాళిక పథకాల తయారీకి ఆచరణకు దట్టాన్ని రూపొందించటంలో స్థానిక అవసరాలు, పరిస్థితులకు అనుగుణంగా తగు మార్పులతో దీనిని పరిశీలించదలచినదిగా యీ సమావేశం రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది.

పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు ఉద్దేశించబడిన భూమి వ్యాధీనపు బిల్లు ముసాయిదాను గూడా యీ సమావేశం పరిశీలించింది.

ప్రతిరాష్ట్రంలోను పట్టణ అభివృద్ధికి సంబంధించిన ఒక ప్రయోగ పథకాన్నైనా వీలైనంత త్వరలో ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

ప్రణాళికాకు ప్రమాణాల సంబంధించిన మాన్యుయల్స్ గైడ్లు ముసాయిదాలను పరిశీలించి త్వరలో వాటిని ఖరారు చేయటంకోసం ఆంధ్ర మద్రాస్ పంజాబ్ ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ కేంద్ర గృహ నిర్మాణశాఖల నిపుణులతో ఒక సాంకేతిక సంఘాన్ని చేయాలని యీ సమావేశం నిర్ణయించింది.

అలిఘర్ అల్లర్లకు మతసంస్థలే కారణం

కాంగ్రెస్ అల్పసంఖ్యాక వర్గాల సంఘం హెచ్చరిక

లక్నో, అక్టోబరు 14: అలిఘర్ సంఘటనలపట్ల ప్రదేశ్ కాంగ్రెసు అల్పసంఖ్యాకవర్గాల సంఘం విచారం వెల్లడించింది. కొన్ని మత సంస్థలు సృష్టించిన విషపూరితమైన వాతావరణమే ఈ కల్లోలాల వ్యాప్తికి కారణమని పేర్కొన్నది.

"పరిస్థితులు ఎంత కుదటగావున్నా అల్లర్లను తప్పించలేం. అయినా అవి స్థానికంగానే పరిమితం కావాలి. ఉద్రిక్త వాతావరణంలో పుకార్లు, అతిశయోక్తులు, చాలా ప్రమాదకరం. పైగా అలిఘర్ విశ్వవిద్యాలయ ఆవరణలో ఒక వర్గానికి చెందిన విద్యార్థులు హతులై పోయారన్న పుకారును ఖండించడానికి పత్రికలలో అధికారులు చర్య తీసుకోలేదు."

"ఆధారరహితమైన వార్తలను నమ్మరాదని ప్రజలకుకూడా విజ్ఞప్తి చేస్తున్నాం. అల్లర్లలో పాల్గొనకుండా అత్యధిక సంఖ్యాకులయిన మెజారిటీ వర్గం వారు నిగ్రహం చూపినందుకు కృతజ్ఞులమవుతున్నాం. కల్లోలాలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా అధికారులు, ప్రభుత్వం, గట్టిచర్యలు తీసుకున్నందుకు అభినందిస్తున్నాం."

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, మంత్రులు, మాజీ ముఖ్యమంత్రి ప్రభృతులు పాల్గొన్నారు.

రాష్ట్రమంతటా పరిస్థితి అదుపులోనే వుందని హోంమంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు విలేఖరులకు చెప్పారు. మొరాదాబాద్‌లో ఇంకా కొద్దిగా ఉద్రిక్తత వున్నా, అవాంఛనీయ సంఘటనలేమీ జరుగలేదన్నారు.

కేంద్రప్రాలిత ప్రాంతాల భవిష్యత్తుపై నిర్ణయం

సిమ్లా, అక్టోబర్ 14 : కేంద్రపాలిత ప్రాంతాలయిన మణిపూర్ త్రిపురహిమాచలప్రదేశ్‌ల భవిష్యత్తుగురించి ఆలోచనలో వున్నదని, తదినిర్ణయం చేసే ముందు ప్రజల అభిమతం తెలుసుకుంటుందని కేంద్ర వ్యవహారాల మంత్రి శ్రీ దాతార్ నేడు చెప్పారు. ఢిల్లీ విషయం వేరుగా చూడవలసి వున్నదన్నారు.

వ్యవసాయ పనులకు విద్యుత్తు ప్రత్యేకింపు

దక్షిణప్రాంతీయమైనర్ ఇరిగేషన్ మహాసభ సిఫార్సు: ఏకవ్యవస్థ ఏర్పాటుకు ఆమోదం

బెంగుళూరు, అక్టోబరు 14 : చిన్న నీటివనర్ల నిర్వహణకు ఒకే ఉమ్మడి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్న కేంద్ర వ్యవసాయశాఖ ఉప మంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప సూచనను చిన్ననీటివనర్ల (మైనర్ ఇరిగేషన్)కు సంబంధించిన దక్షిణప్రాంతీయ మహాసభ ఆమోదించింది.

రాష్ట్రంలో లభ్యమయ్యే విద్యుచ్ఛక్తిలో కొంత భాగాన్ని వ్యవసాయ పనులకు ప్రత్యేకించి ఉంచాలనీ, దీనిని రాజీతీ రేటుకు సప్లయి చేయాలనీ గూడా యీ మహాసభ సూచించింది.

ఇప్పటున్న భారీ, మధ్యతరకాల నీటి వనరులను వాటి వాటి ప్రాధాన్యాన్ని బట్టి అభివృద్ధి పరచాలని సిఫార్సు చేసింది.

"మైనర్ యిరిగేషన్ పనుల స్వభావము, నమూనాలలో పరిశోధన జరిపించి, సామర్థ్యం దెబ్బతినకుండా ఉండే పద్ధతిలో వాటికయ్యే ఖర్చును తగ్గించేందుకు కృషి చేయాలి. నీటి జలద్వారా పొగుచేయవచ్చునని చూపటానికి తగు ప్రదేశాలలో ప్రదర్శన కేంద్రాలను నెలకొల్పాలి.

రైతులకు ఉమ్మడిగా చెందే చెరువులు, ఆనకట్టలు మొదలైనవాటిని జాగ్రత్తగా కాపాడే బాధ్యతను పంచాయతీలు, సహకార సంఘాల్లాంటి స్థానిక సంస్థలకు ఎక్కువగా అప్పగించాలి. వీటి పనులను కొనసాగించటానికి అవసరమైన ధనము తదితర సాంకేతిక సహాయాల విషయంలో ఈ సంస్థలకు తగినంత అధికారం ఉండాలి.

వీటిని వినియోగించుకోవటంలోను, యింకా రైతులకు తగు సలహాలు యివ్వటంలోను సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి.

మైనర్ యిరిగేషన్ కార్యక్రమాల క్రింద సాధించిన అభివృద్ధిని అప్పుడప్పుడు చేసే నిమిత్తం ప్రతి రాష్ట్రంలోను తగు వివరాలు సేకరించటానికి ఏర్పాట్లు చేయాలి"అని దక్షిణప్రాంతీయ మైనర్ యిరిగేషన్ వ్యవహారాల మహాసభ సిఫార్సు చేసింది.

తంతి తపాలాశాఖలో ఉద్యోగాలు

దక్షిణ మండలం భాషలగుర్తింపు

మద్రాసు, అక్టోబరు 11: దక్షిణ ప్రాంతీయమండలి సిఫార్సు ననుసరించి తంతి, తపాలాశాఖవారు తమిళము ప్రాంతీయ భాషగా గుర్తించబడిన మదిరాసులో తంతి తపాలాశాఖ సమస్త ఉద్యోగాలకు మండలంలో పరిగణన పొందిన తెలుగు, మలయాళం, కన్నడము, ఉర్దూలనుకూడా అనుమతించాలని నిశ్చయించారు.

ఈ భాషలలో మెట్రిక్యులేషన్ లేదా తత్సమమైన పరీక్ష ప్యాసయి హిందీ లేదా సంస్కృతము పరీక్ష ఇవ్వనిదే ఉద్యోగానికి అనర్హులుగా ఎంచబడినవారు దరఖాస్తు చేయడానికి వీలు లేదు. అటువంటివారు ఎన్నికైవుంటే ఖాయం చేయుటకు ముందు వారు పరిగణించబడిన ప్రాంతీయ భాషలోపరీక్ష ప్యాసయి వుండాలి.

ట్రిస్టాన్ దీవిలో మహాప్రళయం

కేప్‌టౌన్, అక్టోబర్ 11: ట్రిస్టాన్ దీవిలోని అగ్నిపర్వత శిఖరాలు బ్రద్దలై మంటలు వెడజల్లుతూ పొగలు కక్కుతూ దీవిలో మహాప్రళయాన్ని సృష్టించటంతో అక్కడ ఉన్న 800 మంది రాత్రికి రాత్రి రెండు పడవలలో బయలుదేరి 18 మైళ్ళ దూరాన ఉన్న సైటింగేల్ దీవికి చేరారు. నీరు, ఆహార దినాలేని సంపూర్ణ శిలామయమైన ఈ దీవినుండి నేను ఒక దచ్చి నౌక వీరిని తీసుకొని బయలుదేరింది. దచ్చినౌకలో తమ దీవికి సమీపంగా ప్రయాణం చేస్తున్న కొందరికులు అక్కడ ఇంకా చెలరేగుతున్న అగ్ని శిఖలను చూచి ఆశ్చర్యసంభ్రమాలతో కడపారి తమ మాతృదేశాన్ని తిలకించారు.

దీవిలోని పూర్వార్థభాగమంతా దీవి నుండి బ్రద్దలై విడిపడుతున్నట్లు ధృవపడని వార్తలు అందాయి.

అడ్వాన్సు పొందండి

రు 300, 600 లేక 1200 లను దినమునకు 50 న.పై., రు. 1 లేక రు. రెండు వంతున రెండుయేండ్లు చెల్లించే పద్ధతిన పొందండి.

Sujata Private Ltd, (40) Qutab Road, Delhi.

వకా విరోచన చాక్లెట్

కడుపులో మెలిపెట్టుట, తియ్యగావుండును. అన్ని కొట్లలో దొరుకును.

ఇండియన్ డ్రగ్‌కంపెనీ,విజయవాడ-2.

Nutrine మిఠాయిలు

"మీ యొక్క ఇంపైన ఆహ్లాదమునకు"

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లి॥

(స్థాపితము : డిసెంబరు 1911)

ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలోకెల్ల పెద్దది

హెడ్ ఆఫీసు : మహాత్మాగాంధీ రోడ్, ఫోర్ట్, బొంబాయి-1.

డైరెక్టర్లు :

	రు.
అనుమతించిన మూలధనము	6,30,00,000
చందాచేసిన ధనము	5,77,50,000
చెల్లించిన ధనము	3,15,00,000
రిజర్వుఫండు, ఇతర రిజర్వులు 31-12-1960 నాటికి	4,15,79,722
డిపాజిట్లు	2,00,07,37,976

లండన్ బ్రాంచి : 59, ఫెన్‌చర్చిస్ట్రీట్, లండన్ ఇ.సి. 3.

★

న్యూయార్క్ ఏజంట్లు:
* ది మార్టిన్ గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ ఆఫ్ న్యూయార్క్
* ది చేస్ మన్ హాటన్ బ్యాంక్

★

ఇండియా, పాకిస్థాన్, బర్మా మరియు లండన్‌లోగల ప్రధాన వ్యాపార కేంద్రములలో బ్రాంచీలు, సబ్-ఆఫీసులు గలవు.

దక్షిణ ఇండియా బ్రాంచీలు:

ఆదోని, అలెప్పీ, అల్వే, అంబాసముద్రం, అడీషన్ బిల్డింగ్స్ మౌంట్ రోడ్ (మద్రాస్), బెంగుళూరు, బెంగుళూరు కంటోన్మెంటు అవిన్యూ రోడ్ (బెంగుళూరు), భీమవరం, కన్నమూరు, చిదంబరం, కైబాజార్ (మద్రాసు), కొచ్చిన్, కోయంబత్తూరు, కూనూరు, దావణగిరి, దిండిగల్, ఎలూరు, ఎర్నాకులం, ఈరోడ్, గుడివాడ, గుల్బర్గ, గుంటూరు, ఇరింజలకుడ, కాకినాడ, కరూరు, కొత్తగుడి, కొట్టాయం, కోవిల్‌పట్టి, కోజికోడ్, కుంబకోణం, కర్నూలు, మద్రాసు, మధుర, మంగుళూరు, మౌంట్ రోడ్ (మద్రాస్), మైలాపూరు (మద్రాసు), మైసూరు, పన్రోటి, పాల్లాచి, క్విలన్, రాజమండ్రి, రాజపాళయం (రామనాథం జిల్లా), సేలం, సౌకారుపేట(మద్రాసు), తాజీ పల్లిగూడెం,తిరువూరు,తిణుకు, తెనాలి, త్యాగరాయనగరి (మద్రాసు), తేని, తిరుచిరాపల్లి, తిరుచిరాపల్లి కంటోన్మెంటు,తిరునల్వేలి జంక్ష న్,తిరునల్వేలి టౌన్, తిరువూరు,తిరువారూరు,తిరుమూరు టౌన్,తిరువేండ్రం, టూట్టికోరిన్, ఉడుమాల్‌పేట, వెలూరు, విజయవాడ, విరుదునగర్, విల్లింగ్‌డన్ ఐలెండ్ (కొచ్చిన్-8).

ప్రతి రకమైన బ్యాంకింగు వ్యవహారములు జరుపబడును. వివరములు కావలసినవారు దరఖాస్తు చేసి పొందవచ్చును.

ఈ బ్యాంకి అనుబంధ కంపెనీ ఎగ్జిక్యూటర్ మరియు ట్రస్టీ వ్యవహారములను అంగీకరించును.

ఆకర్షణీయమైన రేట్లలో ఫిక్సెడ్ డిపాజిట్లు ఒకటి నుండి అయిదు యేండ్లు వరకు అంగీకరింపబడును. వివరములు మా ఆఫీసులో దేనినుండియైన పొందవచ్చును.

ఎన్. కె. కరంజియా, జనరల్ మేనేజరు

SISTAS-CB-17

లోపల భాగములన్నిటి నిర్మాణమునకు మరియు అలంకరణకు తెలివిగా ఎంచుకోవలసినది.

జాలీ బోర్డ్

ఆధునికమైన బల్ల



జాలీ బోర్డ్—దారక చేతములోకెల్లా అగ్రగణ్యమైన హార్డ్‌బోర్డ్. డిపార్ట్‌మెంట్ స్టోర్సు, కార్యాలయం, ఆఫీసులు మరియు ఆధునిక గృహములలో ఉపయోగమునకు అది దివ్యముగా ఉంటుంది. అది దిట్టముగా, తేలికగా, మన్నికైనదిగా మరియు ఎంతో ఆకర్షణ కలిగించేలా ఉంటుంది. అది చీలికలు చేక చీలిపి పడదు మరియు విడిపోదు.

పొదుపునుకూడ చేకూరుస్తుంది— జాలీబోర్డ్ ఎంతో పొదుపు చేకూరుస్తుంది. దాని దర ఆశ్చర్యకరమగా తక్కువే కాకుండా రంగు వేయ వసంలో ఖర్చులు మరియు శ్రమలో 50% వరకు పొదుపు చేకూరుస్తుంది.

జాలీ బోర్డ్ పేరును జ్ఞాపకమందుంచుకోండి...అది నాణ్యతకు పేరుగాంచినది!

ఇంకా వివరములకు మా ఎడ్రసుకు వ్రాయండి:

అనిల్ హార్డ్‌బోర్డ్స్ లిమిటెడ్ ఎక్స్ ఇన్సూరెన్స్ బిల్డింగ్, నం ఫిరోజ్‌షా మెహతా రోడ్, బొంబాయి.

SISTA'S-AHLB TBL



స్నానం చేయాలంటే హమామ్‌తో చేయాలి

హమామ్

కుటుంబంలో అందరికీ ప్రీతికరమైన సబ్బు

...మరియు చాలా కాలము వాడుటకు పనికి వస్తుంది!

టాటా ఉత్పత్తి

THY-75

ఆహార పదార్థాల కల్తీ నేరాలకు హెచ్చు శిక్షలు

చట్టాన్ని సవరించి కఠినంగా అమలు జరపాలని కేంద్ర స్థానికసంస్థల మండలి సూచన

త్రివేండ్రం, అక్టోబరు 18: ఆహార పదార్థాలకల్తీనిరోధక చట్టాన్ని గట్టిగా అమలుజరపాలని స్థానికస్వపరిపాలనాధ్యవహారాలకేంద్రమండలి సమావేశం ఉద్దేశిస్తున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

ఈ శాసనాన్ని సురింగ కఠినంగా రూపొందించే నిమిత్తం అందులో ఉదహరించిన కనీస శిక్షను హెచ్చించాలని యీ మండలి అభిప్రాయపడ్డది.

ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ అధ్యక్షతవహించారు.

పురపాలక సంఘాల ప్రాంతాల్లో మళ్ళీ నిర్మాణపు పనివిషయంలో గూడా యీ సమావేశం చర్చించింది.

మలాన్ని ఎత్తటానికి ఒంటిచక్రపు చేతిబండ్లు, లాగుడు బండ్లను ఏర్పాటు చేయాలన్న పథకాన్ని అమలు జరపటంపై గూడా కేంద్రమండలి చర్చలు జరిపింది. మలాన్ని తలమీద పెట్టుకొని మోసుకొనిపోయే పద్ధతి త్వరలో పూర్తిగా స్వస్తి చెప్పాలని యీ సమావేశం కోరింది.

పురపాలక సంఘాలో పనిచేస్తున్న ఊడ్పుపనివారికి పప్పనివారికి, గృహసదుపాయాలు కల్పించటాన్ని గురించి గూడా యీసమావేశంలో కొంతవరకు చర్చజరిగింది. భారతప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవటంద్వారా గృహనిర్మాణ పథకాలను నిర్వహించాలని యీసమావేశం సూచించినట్లు యీ ప్రతినిధి పేర్కొన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నాడార్ నేడు మద్రాసులో విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి తిరిగి ఎన్నికకావటం తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు. ఆయన ఎన్నికకు ఆటంకాలు ఏర్పడితే తాను పోటీ చేయగలనని కూడా ఆయన అన్నారు.